LEAP
LEARNING EXCELLENCE IN ANDHRA PRADESH

समग्र शिक्षा
Samagra Shiksha
సమగ్ర శిక్ష


Mission March 2027

మన భవిష్యత్తు మన లక్ష్యం
100% విజయం!

# Mission *March*

# SSC 2027

## (A LEAP towards 100% Success)



**Action Plan** | **PHASE-I**

13th July to
30th November-2026

*One Goal...*
*One Team...*
*100% Success!*

**Subject: TELUGU (FL-01T)**

## OUR COMMITMENT FOR EXCELLENCE

**FOCUSED LEARNING**
Strengthening concepts through regular practice and revision.

**SMART PLANNING**
Structured study plan, clear goals and consistent progress.

**STRONG SUPPORT**
Guidance from teachers, mentors and parents at every step.

**REGULAR ASSESSMENT**
Frequent tests and feedback to track performance and improve continuously.

*Dream Big...*
*Work Smart...*
*Achieve 100%!*

TOGETHER, WE WILL MAKE
EVERY STUDENT A SUCCESS STORY!

# ప్రస్తావన

**ప్రియమైన విద్యార్థిని-విద్యార్థులారా, తల్లిదండ్రులారా, ఉపాధ్యాయులారా !**

2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం నుండే 10 తరగతి విద్యార్థులకు జూలై 13 నుండి నవంబర్ 30 వరకు (4 pm - 5 pm) మీ యొక్క తరగతి గది సన్నద్ధతకు ప్రోత్సాహకంగా పబ్లిక్ పరీక్షల కోణంలో ముఖ్యమైన ప్రశ్నలనిధిని అందుబాటులోకి తేవడం జరిగింది. దానితోపాటు తేదీలవారీగా, సబ్జెక్ట్లవారీగా లఘుపరీక్షలతో కూడిన ప్రశ్నాపత్రాలతో కూడి Mission March SSC-2027 Action Plan Phase-Iను రూపొందించడం జరిగింది. దీని ద్వారా ఆయా సబ్జెక్టుల్లో పాఠ్యాంశాలవారీగా పబ్లిక్ పరీక్షలో ప్రశ్నలు అడిగేవిధానంపై అవగాహన కల్పించవచ్చు.

ఈ ప్రశ్నలనిధిని కేవలం ప్రశ్నల సంకలనంగా కాకుండా, ప్రతి విద్యార్థి తమ సామర్థ్యస్థాయికి అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా చదువుకోవడానికి వీలుగా ఒక అవగాహన అభ్యాస సాధనంగా రూపొందించాం.

**మార్గదర్శకాలు :**

1. ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులందరూ ప్రణాళిక / షెడ్యూల్ / ప్రశ్నలనిధి / స్లిప్ టెస్టులు, మరియు ప్రణాళికలో పేర్కొన్న ఇతర కార్యక్రమాలను ఎలాంటి మార్పు లేకుండా ఖచ్చితంగా పాటించాలి.
2. ఉపాధ్యాయులు, లెవల్-1కి సిద్ధంగా చేసిన ప్రశ్నలు అందరు విద్యార్థులు ముఖ్యముగా C & D గ్రేడ్ విద్యార్థులు వారితోపాటు A & B గ్రేడ్ విద్యార్థులు నేర్చుకోవడం / అభ్యసించడం జరిగేలా చూడాలి. లెవల్-2కి సిద్ధం చేసిన ప్రశ్నలకు A & B విద్యార్థులు అభ్యసించేలా చూడాలి. C & D గ్రేడ్ విద్యార్థులు కూడా లెవల్-1 ప్రశ్నలను అభ్యసించిన తరువాత సామర్థ్యాలను బట్టి లెవల్-1 (Rising Stars) మరియు లెవల్-2 (Shining Stars) విద్యార్థుల కోసం రూపొందించిన ప్రశ్నల నిధి, సబ్జెక్టును బట్టి 10 నుండి 15 మెడల్ స్లిప్ టెస్టుల సాఫ్ట్ కాపీలు LEAP యాప్ మరియు bse.ap.gov.in నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
4. ప్రతి పాఠ్యాంశంపై బ్లూప్రింట్‌కు అనుగుణంగా లఘు ప్రశ్నాపత్రాలు సాధన కోసం ఇవ్వబడ్డాయి. వీటిని ఉపాధ్యాయులందరూ విద్యార్థులతో సాధన చేయించి రాసే విధంగా చూడడం లేదా సిలబస్ ఆధారంగా మీరే లెవల్-1 (Rising Stars), లెవల్-2 (Shining Stars) కి విడివిడిగా ప్రశ్నాపత్రాలలాను తయారుచేసుకుని పరీక్షలు నిర్వహించుకోవచ్చు. ఆ స్వేచ్ఛను ఉపాధ్యాయులకు ఇవ్వబడినదని గమనించగలరు.
5. ఉపాధ్యాయులు ఈ ప్రణాళికను బోధనలో ఒక మార్గదర్శిగా ఉపయోగించుకొని, విద్యార్థులను ప్రోత్సహిస్తూ మార్గనిర్దేశనం చేయగలరు.
6. ఈ క్వశ్చన్‌బ్యాంక్ ద్వారా సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని, పరీక్షల్లో అద్భుతమైన ఫలితాలను సాధిస్తారని మేము మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.
7. ఈ పుస్తకంలోని ప్రశ్నలు 2027 పబ్లిక్ పరీక్షలలో వస్తాయని ఎవరూ నిర్ధారించడం లేదు. విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు సమాయత్తమవడానికి మరియు ఉత్తమ ఫలితాలు సాధించే క్రమములో ప్రశ్నలనిధి / లఘు ప్రశ్నాపత్రాలు సహాయకారిగా ఖచ్చితంగా ఉపయోగపడగలదని తెలియజేస్తున్నాము.

**శుభాకాంక్షలతో ...**

**బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్**
**పాఠశాల విద్యాశాఖ**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

# INDEX

## TELUGU (F/L)

| | |
|---|---|
| **Schedule** | **3** |
| **Question Bank** | **5-50** |
| **Slip Tests** | **51-76** |

## Mission March SSC-2027 Action Plan Phase-I

### SCHEDULE for TELUGU

| Slip Test | Date | Day | SYLLABUS |
|---|---|---|---|
| 1 | 13-07-2026 | Monday | 1. ప్రత్యక్ష దైవాలు |
| 2 | 20-07-2026 | Monday | 2. బతుకు గంప |
| 3 | 27-07-2026 | Monday | 3. శతక మాధుర్యం ; రామాయణం - బాలకాండం |
| 4 | 10-08-2026 | Monday | 4. ఉపన్యాస కళ ; రామాయణం - అయోధ్యా కాండ |
| 5 | 17-08-2026 | Monday | 1 నుండి 4 పాఠ్యాంశాల భాషాంశాలు |
| 6 | 24-08-2026 | Monday | 5. జలియన్ వాలా బాగ్ ,అరణ్య కాండం |
| 7 | 31-08-2026 | Monday | 6. చేజారిన బాల్యం ,అరణ్య కాండం |
| 8 | 07-09-2026 | Monday | 7. ప్రకృతిసందేశం |
| 9 | 21-09-2026 | Monday | రామాయణం - కిష్కింధాకాండం |
| 10 | 28-09-2026 | Monday | 8. జీవని |
| 11 | 26-10-2026 | Monday | 9. రాజధర్మం |
| 12 | 07-11-2026 | Saturday | S . A. - 1 సిలబస్ - పునశ్చరణము |
| 13 | 23-11-2026 | Monday | 10. కన్యాశుల్కం ; 11. యుద్ధ విజేత |
| 14 | 30-11-2026 | Monday | 12.సూక్తి సుధ , రామాయణం - సుందరకాండం , యుద్ధ కాండం |

# SCHEDULE

# QUESTION BANK

# TELUGU - QUESTION BANK
# MISSION MARCH SSC-2027 ACTION PLAN PHASE-I

## 1. ప్రత్యక్ష దైవాలు

8 మా + 4 మా + 2 మా + 1 మా

LEVEL-1 : RISING STAR

### 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}

ఎంతయు వృద్ధు లై తమకు నీ వొకరుండవ తెప్ప గాఁగ న
త్యంతముదంబునన్ బ్రదుకు తల్లిని దండ్రిని నుజ్జగించి ని
శ్చింతుఁడవై సదాధ్యయనశీలత వారి యనుజ్ఞ లేక యే
కాంతమ యెమ్మెయిన్ వెడలితక్కట! నీవు గరంబు క్రూరతన్.

**II. సున్నితత్వం**

1. ప్రత్యక్ష దైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి. **{Q.NO.26}**

**III. సృజనాత్మకత**

2. కౌశికుడు–ధర్మవ్యాధుల వృత్తాంతాన్ని సంభాషణ రూపంలో రాయండి? **{Q.NO.30}**

### 4 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

కింది ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి

1. ప్రత్యక్ష దైవాలు – పాఠ్యభాగ కవి జీవిత విశేషాలను తెలియజేయండి. **{Q.NO.4}**

### 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

అర్థాలు {Q.NO.7}

1. జనకుడు తన పిల్లలను చక్కగా తీర్చిదిద్దాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి) (   )

   అ) జనని   ఆ) తండ్రి   ఇ) అమ్మ   ఈ) గురువు

2. దేవతలు అమృతం సేవించడం వల్ల అమరులు అయ్యారు. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి) (   )

   అ) మానవులు   ఆ) మరణం లేనివారు

   ఇ) రాక్షసులు   ఈ) మరణం ఉన్నవారు

మరికొన్ని అర్థాలు

3. భూషణం   4. వాంఛ   5. హర్మ్యాలు   6. హితము

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. జనని జనకులు సదా పూజనీయులు. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి)

   అ) తల్లి, మాత ఆ) మాత, మమత ( )

   ఇ) అమ్మ, నాన్న ఈ) కూతురు, కొడుకు

2. పుత్రుడు యొక్క అభివృద్ధిని తండ్రి కోరుకుంటాడు. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)

   అ) కొడుకు, కుమారుడు ఆ) తాత, నాన్న ( )

   ఇ) కుమారుడు, తండ్రి ఈ) తల్లి, అమ్మ

**మరికొన్ని పర్యాయపదాలు**

3. వస్త్రం 4. చక్షువు 5. వహ్ని

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

1. విద్యార్థులు విన్నాణంను సంపాదించుకోవాలి (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి) ( )

   అ) విజ్ఞానం ఆ) తెలివి ఇ) పరిజ్ఞానం ఈ) వినోదం

2. కష్ట సమయాల్లో హృదయాన్ని దృఢంగా వుంచుకోవాలి. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)

   అ) ఎద ఆ) దిటవు ఇ) కస్తి ఈ) గట్టిగా ( )

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

3. యజ్ఞం 4. కార్యం 5. పుత్రుడు 6. హృదయం

**నానార్థాలు {Q.NO.10}**

1. గురువును గౌరవించవలెను (గీత గీసిన పదానికి సరైన నానార్థం గుర్తించండి) ( )

   అ) ఒజ్జ, ఉపాధ్యాయుడు ఆ) తండ్రి, బృహస్పతి

   ఇ) అధ్యాపకుడు, జనని ఈ) గ్రహం, నక్షత్రం

2. అర్థములు నిత్యము కావు (గీత గీసిన పదానికి సరైన నానార్థం గుర్తించండి) ( )

   అ) సంపద, మాట ఆ) ధనం, కోట ఇ) సంపద, శబ్దార్థం ఈ) శబ్దార్థం, శతాబ్దం

**మరికొన్ని నానార్థాలు**

3. ఫలం 4. బుధుడు 5. వంశం

## II. సున్నితత్వం

**అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి.** **(ప్రశ్న - 28)**

1. సంసారసాగరాన్ని ఈదటం కష్టం.
2. ప్రభుత్వం రైతులపై దయావర్షం కురిపించింది.

### 1 మార్కుల ప్రశ్నలు

### I. అవగాహన

**సంధులు {Q.NO.12, 13, 14}**

1. కాశ్మీర్ అత్యంత సుందరముగా ఉంది. (గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి) (  )

   అ) అత్య + ఎంత  ఆ) అత్య + అంత  ఇ) అతి + అంత  ఈ) ఆ + త్యం

2. కింది పదాలలో 'ఉత్వసంధి'కి చెందిన పదాన్ని గుర్తించండి. (  )

   అ) సురైక  ఆ) ఉత్తరోత్తర  ఇ) మహాత్మ  ఈ) కలదొక

3. ధర్మరాజును అందరూ ధర్మాత్ముడు అని అంటారు. (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)

   అ) సవర్ణదీర్ఘసంధి  ఆ) అత్వసంధి  ఇ) ఉత్వసంధి  ఈ) గుణసంధి (  )

**మరికొన్ని సంధులు**

4. నిజంబగు  5. మూలంబైనది  6. కలదొక  7. వేల్పులనఘ  8. నీవొకరుండవు

**సమాసాలు {Q.NO.15, 16}**

1. జననీజనకులు సదా పూజనీయులు. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి) (  )

   అ) జనాలును, జనకులును  ఆ) జలజను, జనకుడును

   ఇ) జననియును, జనకుడును  ఈ) జన్మనిచ్చినవారు

2. అందరూ ధర్మపథంలో నడవాలి . (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి) (  )

   అ) ద్వంద్వ సమాసం  ఆ) షష్ఠీ తత్పురుష సమాసం

   ఇ) రూపక సమాసం  ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

**మరికొన్ని సమాసాలు**

3. ఫలపుష్పములు  4. వస్త్రభూషణములు  5. భక్ష్యభోజ్యములు

**ఆధునిక వచనాన్ని రాయండి. {Q.NO.17}**

1. ధర్మవ్యాధుండు కౌశికునితో యిట్లనియె.
2. గృహంబునకు రమ్మని యతనిం దోడ్కొని చనియె.
3. ఇమ్మహాత్ముండు మనలన్ జూచువేడ్క నిటవచ్చెనని చెప్పిన.
4. పతివ్రత పనుపునం జేసి నీవు ధర్మజ్ఞానార్థంబు నాయున్నయెడకుం జనుదెంచితివి.

## LEVEL-2 : SHINING STAR

### 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}**

1. అనుపమ మెట్టివారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో;
   విను, పది వేవురందొకఁడు విశ్రుతధర్మపరాయణుండు గ
   ల్గునొ కలుగండొ సందియము; గోరి సనాతనధర్మమూఁది యె
   వ్వనికిని నీకుఁ బోలె బుధ వత్సల ! యిట్లు చరింపవచ్చునే.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

**II. సున్నితత్వం**

1. ప్రత్యక్ష దైవాలు పాఠం ఆధారంగా ధర్మవ్యాధుని వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి. **{Q.NO.26}**

**III. సృజనాత్మకత**

2. వృద్ధాశ్రమాలు పెరిగిపోతున్న నేటిరోజుల్లో తల్లిదండ్రుల సేవను మించిన ధర్మం లేదు. అనే ధర్మవ్యాధుని అభిప్రాయ ప్రాధాన్యతను పాఠం ఆధారంగా వివరించండి. **{Q.NO.30}**

### 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**వుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

1. eÖqeÙT <u>ధర్మం</u> తప్పి ప్రవర్తించరాదు. (గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)
   అ) జనులు మాట్లాడునది ఆ) లోకం అంతా సంచరించునది
   ఇ) విశ్వమును ధరించునది ఈ) ఆచరించబడేది.
2. <u>వసుధ</u> పై ఎన్నో జీవరాసులు జీవిస్తున్నాయి .(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)
   అ) సమస్తమును ధరించునది. ఆ) జీవులకు నిలయమైనది.
   ఇ) బంగారము గర్భమందు కలిగినది. ఈ)చలనం కలిగినది

**మరికొన్ని వుత్పత్త్యర్థాలు**

3. బుధుడు 4. జనని 5. కౌశికుడు

**II. సున్నితత్వం**

పద్య పాదాలకు గురు – లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి.

1. అనుపమ మెట్టి వారలకు నందదు ధర్మపథంబు ధాత్రిలో
2. ఎంతయు వృద్ధులై తమకు నీవొకరుండవ తెప్పగాఁగ న

### 1 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12, 13, 14}**

1. జ్ఞానార్థంబు 2. విజ్ఞానోన్నతి 3. అత్యంత 4. ఇమ్మెయి 5. ఇమ్మెయి

**సమాసాలు {Q.NO.15, 16}**

1. ధర్మపథము 2. సనాతనధర్మం 3. మానుషదేహం 4. శోకవహ్ని

# 2. బతుకు గంప

8మా + 4మా + 2మా + 1 మా

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. {QNO.2}**

1. *ఒకరోజు ఎల్లమ్మ రాకపోతే ఏదో వెలితనిపించేది. అలాంటిది పది రోజులు కనిపించకపోయేసరికి ఏవేవో ఆలోచనలు మనసులో మెదిలాయి. ఏ పనీ చెయ్యాలని అనిపించలేదు. ఎల్లమ్మని గురించే ఆలోచిస్తూ కూర్చున్నాను. అంతలో ఎవరో తలుపు తట్టిన శబ్దం వినిపించింది. వెళ్లి తలుపు తీశాను. ఎదురుగా ఎల్లమ్మే వుంది. ఎప్పటిలా కనిపించడంలేదు. ఏడ్చి ఏడ్చి కళ్లు ఉబ్బినట్లున్నాయి. జుట్టంతా చిందరవందరగా ఉంది. ఎప్పుడు తినిందో! ఏమో! నిలబడ్డానికి కూడా ఓపిక లేనట్లుంది.*

**ప్రశ్నలు :**

అ) పదిరోజుల నుండి కనిపించనిది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ రాకపోతే ఎవరికి వెలితనిపించేది ?

ఇ) రచయిత్రికి ఎల్లమ్మ ఎలా కనిపించింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

2. "ఏమీ లేదమ్మా. డబ్బుదేముంది ? ఒక గంటసేపు గంప నెత్తిన పెట్టుకొని రెండు వీధులు తిరిగితే నా కూలి వచ్చేస్తాది. రోజుకో ఇరవైరూపాయలు మిగిలితే ఆ రోజు పండగే. అంత పప్పు అన్నం తింటాం. కానీ నీలాగ వచ్చినపుడల్లా 'ఎల్లమ్మా' అని ఇంత ఆప్యాయంగా ఎవరు పిలుస్తారు. అట్లా పిలిస్తే నాకెంతో ఆనందంగా ఉంటుందమ్మా ... ఎన్ని రోజులు నువ్వు తినే కూడు పెట్టింటావు. ఒక పూట నేనింట్లో పనిజేస్తే దానికి నువ్వు డబ్బులివ్వాలా? ఏదో అవసరం గనక చేస్తిని."అంది. ఎల్లమ్మ మాటలకి బిత్తరపోయాను. ఆ రోజు నుంచి ఎల్లమ్మ మా ఇంట్లో ఒక మనిషిగా కలిసిపోయింది.

**ప్రశ్నలు :**

అ) ఎల్లమ్మకు ఏరోజు పండగలా ఉంటుంది ?

ఆ) రచయిత్రి ఎవరిని ఆప్యాయంగా పిలిచేది ?

ఇ) ఎవరి ఇంట్లో ఎల్లమ్మ ఒక మనిషిగా కలిసిపోయింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

3. మా వూరు ఏటిపక్కన వుంది గదా!. ఆ ఏటి వరదలో ఎవరో బిడ్డ కొట్టుకొచ్చాడు. చేపల వేటకు పోయిన మావూరోళ్ళు ఆ బిడ్డను కాపాడి గట్టు మీద కూర్చో బెట్టారు. అక్కడ చాలామంది వున్నారు. ఈ బిడ్డను తమతో తీసుకుపోడానికి ఎవరు ముందుకు రాలేదు. అప్పుడు నేను కడుపుతో వున్నా! చూస్తా చూస్తా బిడ్డను ఎట్లా దిక్కులేని బిడ్డలా వదిలేసేదని ఇంటికెత్తికొస్తి. నా బిడ్డలతో సమానంగా పెంచితి. వానికి నేను పెట్టిన పేరు సాయిలు. నా బిడ్డలతో పాటు వాడిని కూడా పది వరకు సదివిస్తి. చూస్తా, చూస్తా వుండగానే వాడు పెరిగి పెద్దోడయ్యె. ఇప్పుడు మా వూరిలో బస్సు కండక్టరు ఉద్యోగం చేస్తున్నాడమ్మా ! ఒగరి మాటకుపోడు, ఒగరింటికి పోడు, వాడేందో వాడిపనేందో. అట్టాంటి బిడ్డను అనరాని మాటలంటే కోపం రాదా ... అందుకే మా వొదిన నేమలేక చేతికి దొరికిన కట్టెత్తుకొచ్చి చావగొట్టాను. వాడు సద్దికూడా తినకుండా ఏడుస్తూ పోయినాడు. అంటూ ఏడుస్తూ తన్ను తాను తిట్టుకుంటూ ఇంటిదోవ పట్టింది.

ప్రశ్నలు

అ) సాయిలును కాపాడి గట్టున కూర్చోబెట్టింది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ సాయిలును ఎలా చదివించింది ?

ఇ) సాయిలు ఏం చేసేవాడు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. 'బతుకు గంప' పాఠ్యభాగ సారాంశాన్ని సంక్షిప్తంగా సొంతమాటల్లో రాయండి. **{Q.NO.27}**

**III. సృజనాత్మకత**

1. కష్టాలకు కుంగిపోకుండా ధైర్యంగా మెలగాలని తెలియజేస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి. **{Q.NO.30}**

**I. అవగాహన**

**4 మార్కుల ప్రశ్నలు**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. కథానిక ప్రక్రియను వివరించండి. **{Q.NO.5}**

## LEVEL-2 : SHINING STAR

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. పిల్లలును తల్లిదండ్రులు <u>వెలితి</u> లేకుండా చూసుకుంటారు. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి) ( )

   అ) వెలుగు ఆ) కాంతి ఇ) లోటు ఈ) డబ్బు

2. ఎవరిని పొద్దస్తమానం <u>అపహాస్యం</u> చేయకూడదు. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండ)

   అ) ఆధారం ఆ) అల్లరి ఇ) ఎల్లప్పుడు ఈ) అవమానం ( )

**మరికొన్ని అర్థాలు**

3. ఆశ్రయం 4. స్తిమితపడు 5. దిక్కు

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. <u>ఝషం</u> నీటిలో జీవిస్తుంది. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి) ( )

   అ) చాప, మీనం ఆ) చేప, మేషం ఇ) మీనం, చేప ఈ) మత్స్యం, ముత్యం

2. సంపాదించిన <u>సొమ్ము</u> కొంత దాచి పెట్టడం మంచిది. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)

   అ) ధనం, డబ్బు ఆ) సంపద, పొలం ఇ) డబ్బు, జబ్బు ఈ) అప్పు, ఉప్పు ( )

**మరికొన్ని పర్యాయపదాలు**

3. దేహం  4. ప్రభాతం

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

1. రాతిరికి చంద్రుడు అలంకారము (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)
   అ) రేత్రి  ఆ) రాయి  ఇ) రాత్రి  ఈ) చందురుడు
2. ఆమె ముఖం చంద్రబింబం వలే ఉన్నది (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)
   అ) మేము  ఆ) మోము  ఇ) ముకం  ఈ) మూర్ధం  (  )

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

3. పంక్తి  4. కష్టం  5. మూర్ఖుడు  6. సుఖము

**III. సృజనాత్మకత**

**జాతీయాలు {Q.NO.32}**

1. పరీక్షలో చదివిన అంశాలు వచ్చాయని విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు
   (పై వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి)
2. విందులపేరుతో ఎంతో ఆహారాన్ని వీధిపాలుచేస్తున్నారు
   (పై వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి)

**1 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. వృధాగా జీవితమంతా గడిచిపోయింది. (గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)
   అ) జీవిత + అంత  ఆ) జీవితా + అంత  ఇ) జీవితాం + అంతా  ఈ) జీవితము + అంతా
2. కింది పదాలలో లు,ల,నల సంధికి చెందిన పదాన్ని గుర్తించండి.
   అ) తీరాన  ఆ) కందులు  ఇ) అనువైన  ఈ) గసగసాలు
3. విషయమంతా అందరికీ తెలిసింది. (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)
   అ) అత్వసంధి  ఆ) ఇత్వసంధి  ఇ) ఉత్వసంధి  ఈ) యడాగమసంధి

**మరికొన్ని సంధులు**

4. ఇంకెవరికి  5. ఉన్నదేదో  6. పోదామనుకుంటే  7. స్నానాలు
8. ఏమైనది  9. అక్కడక్కడ

**సమాసాలు {Q.NO.15, 16}**

1. నేను పదిరోజులు విహారయాత్రకు వెళ్ళాను. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి)
   అ) పది అనెడి రోజులు  ఆ) పది సంఖ్య గల రోజులు
   ఇ) పసందైన రోజులు  ఈ) పదే సంఖ్య రోజులు
2. విద్యార్థులు ప్రతిదినం కొంత సమయం వ్యాయామం చేయాలి. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)
   1) ద్వంద్వ సమాసం  2) షష్ఠీ తత్పురుష సమాసం
   3) రూపక సమాసం  4) అవ్యయీభావ సమాసం

3. కాళ్ళుసేతులు  4. తెల్లముఖం  5. అసాధారణం  6. చిన్నబిడ్డ

**కర్తరి - కర్మణీ వాక్యం {Q.NO.21}**

1. ఎల్లమ్మ పండ్లను అమ్మింది. (సరైన కర్మణి వాక్యాన్ని రాయండి)
2. ఆమె బిడ్డను చదివించింది.
3. వైద్యుడు వైద్యం చేశాడు.
4. అతడు కండక్టర్ ఉద్యోగం చేశాడు.

**ఏ రకమైన సామాన్యవాక్యం {Q.NO.23, 24}**

1. అతడికి మంచి జరుగుగాక ! (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి)
2. ఇటువైపు నీవు రావద్దు.
3. మీరు మా ఇంటికి రావచ్చు.
4. పదిరోజులుగా నీవు ఎక్కడికి వెళ్ళావు ?
3. "సామర్థ్యార్థకవాక్యం"కు ఒక ఉదాహరణ రాయండి. **{Q.NO.25}**

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

2. బతుకుగంప ఆధారంగా ఎల్లమ్మ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి. **{Q NO 27}**

**III. సృజనాత్మకత**

3. బతుకుగంప పాఠ్యభాగం ఆధారంగా ఎల్లమ్మ రచయితల మధ్య చర్చను సంభాషణ రూపంలో రాయండి. **{Q NO 30}**

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

1. <u>సంసార</u> సాగరం ఈదటం కష్టం. (గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి) ( )

అ) కాపురం, కుటుంబం ఆ)జీవనం, స్థితి

ఇ) బిడ్డ, కులం ఈ) జరుగుబాటు, పుట్టుక

**II. సున్నితత్వం**

**అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. {Q NO.28}**

1. నేడుధర ధర బాగా పెరిగి పోతుంది.
2. ఈఏడు ఏడు రోజులపాటు వ్రతం చేయాలి.
3. గోరువంక వంక చూసెను.

# 3. శతక మాధుర్యం

8మా + 4మా + 2మా + 1 మా

## LEVEL-1 : RISING STAR

### 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}

1. పలుచని నీచమానవుఁడు పాటిఁ దలంపక నిష్ఠురోక్తులం
బలుకుచునుండుఁగాని మతిభాసురుఁడైన గుణ ప్రపూర్ణుఁ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ దాఁ
దొలఁకుచు నుండుఁగాని మఱి దొల్కునె నిండుఘటంబు భాస్కరా!

**II. సున్నితత్వం**

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.

1. విద్యావంతులు ఎటువంటి గుణాలను కలిగి ఉంటారు? {Q NO 26}

**III. సృజనాత్మకత**

1. మీ పాఠశాలలో నిర్వహించే పద్యాల పోటీలో విద్యార్థులందరూ పాల్గొనాలని కోరుతూ ఒక ప్రకటన రాయండి. {Q NO. 30}

### 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. కానలలో క్రూరమృగాలు ఉంటాయి. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)
   అ) అడవి ఆ) జంతువు ఇ) నీరు ఈ) చెరువు
2. పండితుని ఖ్యాతి ప్రపంచమంతటా విస్తరిస్తుంది. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)
   అ) ఊరు ఆ) పాండిత్యం ఇ) కీర్తి ఈ) వైఖరి

**మరికొన్ని అర్థాలు**

3. తల్పం
4. దృప్తుడు
5. భాస్వంతుడు

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. కరి రాజును మావటివాడు అదుపులో పెడతాడు. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)
   అ) రాజు, నృపుడు ఆ) ఏనుగు, తొండం
   ఇ) ఏనుగు, హస్తి ఈ) ఏనుగు, జంతువు
2. గగనతలంలో పక్షి విహరిస్తుంది. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)
   అ) ఖగం, పులుగు ఆ) విమానం, రోదసినౌక ఇ) గబ్బిలం, జతుక ఈ) పక్షము, రెక్క

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

1. కలువలకు మిత్రుడు చందురుడు (గీత గీసిన పదానికి ప్రకృతిని గుర్తించండి)
   అ) సూర్యుడు ఆ) ఇంద్రుడు ఇ) చంద్రుడు ఈ) ఇందుడు

2. నిత్యము అభ్యాసం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. (గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి)
   అ) నిత్తెము ఆ) నిదానము ఇ) నిచ్చలు ఈ) అనిత్యము
3. హనుమ స్వామి భక్తి పరాయణుడు. (గీత గీసిన పదానికి వికృతిని రాయండి)
4. సరోవరంలో హంసలు విస్తరిస్తున్నాయి. (గీత గీసిన పదానికి వికృతిని రాయండి)
5. ధర్మము ఆచరించడం యజ్ఞం చేయడం కంటే గొప్పది. (గీత గీసిన పదానికి వికృతిని రాయండి)

**II. సున్నితత్వం**

**అలంకారం {Q.NO.28}**

1. అక్షరజ్ఞానం లేని నిరక్షరకుక్షి ఈక్షితిలో ప్రత్యక్షంగా కష్టముల పాలగును. (అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణాన్ని రాయండి)
2. ఇదికాదదియనునదికా
   దిదియను నిది నదియు,వదిలి యెదియో వదరున్
   వదలని ముదములc బొదలగ
   నదవదపడి చెదరి యెడcద హరిహరనాథా
3. లక్ష భక్ష్యములు భక్షించే లక్ష్మయ్యకు ఒక భక్ష్యము లక్ష్యమా?

**1 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. పొరుగువారి మీద నిష్ఠురోక్తులు కూడదు. (గీత గీసిన సంధి పదాన్ని విడదీసి గుర్తించండి)
   అ) నిష్ఠ + రోక్తులు ఆ) నిష్ఠుర + ఉక్తుడు ఇ) నిష్ఠుర + ఓక్తులు ఈ) నిష్ఠ + ఉక్తులు
2. కింది పదాలలో అనునాసిక సంధికి చెందని పదాన్ని గుర్తించండి.
   అ) జగదాంబ ఆ) జగన్నాధుడు ఇ) జగజ్జనని ఈ) జనార్ధన
3. వేంకటేశ భక్తికి అన్నమయ్య జీవితం నిదర్శనం. (గీత గీసిన పదం ఏ సంధికి చెందిందో గుర్తించండి)
   అ) వేంకట+ టేశ ఆ) వేంకట + ఏశ. ఇ) వేంకట + ఈశ. ఈ) వేంకట్ + ఏశ

**మరికొన్ని సంధులు**

4. అవ్వారి 5.మనుజుడగునే 6.ధీరోత్తముడు

**సమాసాలు {Q.NO.15, 16}**

1. రణరంగంలో శ్రీకృష్ణ దేవరాయలకు శౌర్యలక్ష్మి ఎప్పుడూ తోడుంది.
   (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి)
   అ) శౌర్యం తో లక్ష్మి ఆ) శౌర్యం అనెడి లక్ష్మి
   ఇ) శౌర్యం కొరకు లక్ష్మి ఈ) శౌర్యం , లక్ష్మి
2. ప్రతిదినము క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి.
   (గీత గీసిన పదం ఏ సమాస పదమో గుర్తించండి)
   అ) షష్ఠీ తత్పురుష పురుష సమాసం. ఆ) విశేషణ పూర్వపద కర్మధారర సమాసం
   ఇ) అవ్యయీ భావ సమాసం ఈ) రూపక సమాసం

## LEVEL-2 : SHINING STAR

### 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}

1. లేవో కానలఁ గందమూల ఫలముల్, లేవో గుహల్తోయముల్
   లేవో యేఱులఁ బల్లవాస్తరణముల్ లేవో సదాయాత్మలో
   లేవో నీవు విరక్తుల న్మనుప జాలింబొంది భూపాలురన్
   సేవల్సేయఁగఁబోదు రేలొకొ జనుల్ శ్రీకాళహస్తీశ్వరా!

2. నీతి ప్రౌఢ విహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ,
   ఖ్యాతిం జెందిన సంపదల్ నిలువనీ గాఢంబుగా సాగనీ
   ఘాతం బప్పుడ పొందనీ నియతమైఁ గానీ యుగాంతంబునన్
   నీతి శ్లాఘ్యపథంబు దప్పరు గదా నిత్యంబు ధీరోత్తముల్.

**II. సున్నితత్వం**

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q NO 26}

1. వ్యక్తుల నిత్య జీవితంలో నైతిక విలువలు అవసరాన్ని తెల్పండి.
2. శతకమాధుర్యం పాఠం ఆధారంగా పది నీతివాక్యాలు రాయండి.

**III. సృజనాత్మకత**

1. పాఠంలో మీకు నచ్చిన ఏదైనా పద్య భావానికి తగిన నీతికథ / గేయం/ రాయండి. : {Q NO 30}

### 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

నానార్థాలు {Q.NO.10}

1. బంగారం ధర  నానాటికి పెరుగుతోంది. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

   అ) భూమి, ధరణి      ఆ) పుడమి, నేల      ఇ) వెల, ఖరీదు      ఈ) భూమి, వెల

2. మంచి చదువే అసలైన శ్రీ. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

అ) సరస్వతి, లక్ష్మి ఆ) లక్ష్మి , సాలీడు ఇ) సాలీడు, పురుగు ఈ) విషము, అమృతం

3. వారి 4. శ్రమ 5. మిత్రుడు

**వ్యుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

1. కలువలకు మిత్రుడు భాస్కరుడు. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి)

అ) కలువలకు స్నేహితుడు ఆ) ఆకాశంలో సంచరించేవాడు

ఇ) కాంతిని కలుగజేయువాడు ఈ) చీకటిని ఇచ్చేవాడు.

2. భుజగములలో త్రాచు ప్రమాదకరమైనది. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి)

అ) భుజములతో పాకేది ఆ) భుజములు కలిగినది

ఇ) పడగ విప్పునది ఈ) బుసలు కొట్టునది

3. ఈశ్వరుడు

4. హస్తి

**II. సున్నితత్వం**

**అలంకారం {Q.NO.28}**

1. పెరుగుని ఎంత చిలికినా వెన్ననే ఇస్తుంది. అలాగే మంచివారిని ఎంత బాధించినా మంచే చేస్తారు.

(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, పేరు, లక్షణాన్ని రాయండి)

**ఛందస్సు {Q.NO.32}**

**పద్య పాదాలకు గురు - లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి.**

1. నీతి ప్రౌఢ విహారులైన నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ

2. ధరలో నెంతటి దుర్జనుండయిన సత్సంగప్రభావంబుచే

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. వాఙ్మయము 2. రాణ్మహేంద్రవరము 3. జగన్నాథుడు 4. రాణ్మణి

**సమాసాలు {Q.NO.15, 16}**

1. బ్రతుకు దెరువు 2. సజ్జన సంగతి 3. గురుతర బాధ్యత

# 4. ఉపన్యాస కళ

8మా + 4మా + 2మా + 1 మా

LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. {QNO.2}**

1. కొందరు మంచి వక్త కావాలనే ఉబలాటంతో గొప్ప వక్తల్ని అనుకరిస్తారు. అందువల్ల ప్రయోజనం? అతడు గొంతెత్తగానే ఎవర్ని అనుకరిస్తున్నాడో ప్రేక్షకులకు తెలిసిపోతుంది. అంతే సభలో కలకలం ప్రారంభం అవుతుంది. చౌకబారు అనుకరణలని నవ్వుకుంటారు. అసలు అసలే, నకిలీ నకిలేయే గదా? మనం మనంగా ఉన్నపుడే మనకు ప్రత్యేక స్థానం వుంటుంది. అత్యంత నైపుణ్యంతో చేయబడి అచ్చంగా గులాబిపువ్వే అనే భ్రమకలిగించే కాగితం పువ్వులో, గులాబీలో వుండే సుగంధాన్ని నింపగలమా? అందుకే అనుకరణ మంచిది కాదు.

**ప్రశ్నలు :**

అ) కొందరు మంచి వక్త కావాలనే ఉబలాటంతో ఏం చేస్తారు ?

ఆ) మనకు ప్రత్యేక స్థానం ఎప్పుడు ఉంటుంది ?

ఇ) కాగితం పువ్వులో దేనిని నింపలేము ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

2. కొందరికి కొన్ని ఊతపదాలు తరచుగా పడుతుంటాయి. ఆ విషయంలో వక్త జాగ్రత్తపడాలి. ఉదాహరణకు 'అన్నమాట' అనే పదాన్ని చాలామంది ముఖ్యంగా స్త్రీలు తమ ఉపన్యాసాల్లో ఊతపదంగా వాడతారు. "నన్నేమో ఈ సభకు కార్యదర్శి, పిలవడానికి వచ్చాడన్నమాట. అప్పుడు నేను వేరే పనుల వత్తిడి వలన వెంటనే ఒప్పుకోలేదన్నమాట" అంటూ ప్రారంభిస్తారు. రెండు నిమిషాలు శ్రోతలు భరిస్తారు. ఆ తరువాత వాక్యం ముగియబోయేటప్పుడు 'అన్నమాట' అంటూ శ్రోతలు కూడా ఊతం ఇస్తారు. దాంతో నవ్వులు – ఏకాగ్రత చెదిరిపోవడం – మధ్యలోనే ఉపన్యాసం ముగించడం జరుగుతుంది. మరికొన్ని ఊతపదాలు 'ఇన్నింటికీ నేను చెప్పదల్చుకునేదేమంటే' 'అంచేత' 'అసలు విషయం' లాంటి ఊతపదాలు అలవాటును అదుపులో పెట్టుకోవాలి.

**ప్రశ్నలు :**

అ) స్త్రీలు ఎక్కువగా వాడే ఊతపదమేది ?

ఆ) ఊత పదాలను శ్రోతలు ఎంత సేపు భరిస్తారు ?

ఇ) వక్త దేనిని అదుపులో పెట్టుకోవాలి?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. ఉపన్యాసంలో భాష ఎలా ఉంటే బాగుంటుంది? **{Q.NO 27}**

**III. సృజనాత్మకత**

1. మీ పాఠశాల విద్యార్థికి వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయి బహుమతి వచ్చింది. అభినందిస్తూ అభినందన పత్రం రాయండి. **{Q.NO 30}**

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

1. వ్యాసం ప్రక్రియను వివరించండి. **{Q.NO 5}**

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. ఎవరిని అపహాస్యం చేయకూడదు. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి).
   అ) హాస్యం ఆ) ఆక్రోశం ఇ) చిరునవ్వు ఈ) ఎగతాళి
2. విద్యార్థులు శబ్దకోశం వినియోగించాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండ)
   అ) నిఘంటువు ఆ)పుస్తకము ఇ)నవల ఈ)నాటకము

**మరికొన్ని అర్థాలు**

3. సానపట్టు 4. ఆశీనులగు

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. వక్త వేదికమీద హుందాగా ప్రవర్తించాలి. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి)
   అ) వ్యక్తి, మనిషి ఆ) ఉపన్యాసకుడు, వంచకుడు
   ఇ) మాటకారి, ఉపన్యాసకుడు ఈ) మాటకారి, సంస్కర్త
2. శివుడు కుత్తకలో విషం దాచుకున్నాడు. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)
   అ) అరుగు, తిన్నె ఆ) గొంతు, కంఠం
   ఇ) నీళ్ళు, సలిలము ఈ) నెయ్యి, ఘృతము

**మరికొన్ని పర్యాయపదాలు**

3. మనీషి 4. వేదిక

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. విద్యార్థులు ఉన్నతోన్నత శిఖరాలు అధిరోహించాలి (గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)
   అ) ఉన్నతో + ఉన్నత ఆ) ఉన్నతా + ఉన్నతా
   ఇ) ఉన్నత + ఉన్నతి ఈ) ఉన్నత + ఉన్నత
2. కింది పదాలలో అత్వసంధికి చెందిన పదాన్ని గుర్తించండి.
   అ) కదిలినప్పుడు ఆ) అప్పుడప్పుడు
   ఇ) సోముడితడు ఈ) అనురాగమంత
3. మీకు తెలిసినవారు ఎవరన్నారు. (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)
   అ) ఉత్వసంధి ఆ) అత్వసంధి ఇ) ఇత్వసంధి ఈ) రుగాగమ సంధి

**మరికొన్ని సంధులు**

4. స్వోత్కర్ష 5. మహోత్కృష్ట 6. ఎవరన్నారు 7. పొందాలనుకుంటారు
8. ఉత్తమమైనది

**సమాసాలు {Q.NO.15, 16}**

1. సమయసందర్భాలు గురించి మాట్లాడాలి. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి)
   అ) సమయము యొక్క సందర్భం ఆ) సమయమును, సందర్భమును
   ఇ) సమయానికి సందర్భం ఈ) సమయమైన సందర్భం
2. గులాబీపువ్వు సువాసనాభరితముగా ఉంటుంది. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)
   అ) విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం
   ఆ) సంభావన పూర్వ పద కర్మధారయ సమాసం
   ఇ) చతుర్థీ తత్పురుష సమాసం
   ఈ) ఉపమాన పూర్వ పద కర్మధారయ సమాసం
3. శబ్దశక్తి 4. కార్యక్షేత్రం 5. రెండునిమిషాలు 6. సభాకంపం

**ఏ రకమైన వాక్యాలు రాయండి. {Q.NO.23, 24}**

1. అలవాటును అదుపులో పెట్టుకోవాలి. (ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి)
2. నేను వేదిక మీద ఎలా ప్రవర్తించాను ?
3. మాట్లాడిన వక్త అభిమానులు శ్రోతల్లో ఉండవచ్చునేమో.
4. అది ప్రయత్నిస్తే వచ్చేదికాదా ?
5. "సందేహార్థక వాక్యం"నకు ఒక ఉదాహరణ రాయండి. **{Q.NO.25}**

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. మంచి వక్తగాఎదగాలంటే ఏంచేయాలో పాఠం ఆధారంగా రాయండి. **{Q NO. 27}**

**III. సృజనాత్మకత**

1. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మిమ్మల్ని ఉపన్యాసం ఇవ్వమని అడిగారు. ఆ ఉపన్యాస ప్రతిని ఎలా సిద్ధం చేస్తారో తెల్పండి? **{Q NO .30}**

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. క్రొమ్మావి 2. ముంజేయి 3. మున్నుడి 4. లేమొగ్గ

**సమాసాలు {Q.NO.15, 16}**

1. ప్రజాహితం 2. ప్రసన్నవదనం 3. కవితాచరణం 4. వింతచప్పుడు

# 5. జలియన్ వాలాబాగ్

8మా + 4మా + 2మా + 1 మా

**LEVEL-1 : RISING STAR**

## 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

1. **కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}**

యూరపు దేశ మెక్క దల హూణకిరాటపుళిందు లేద? యా
ఘోరరణంబునం దరులఁ గూల్చి జయధ్వజ మెత్తినట్టి మా
భారతవీరయోధు లొక పాటె నిరంకుశ శాసనాగ్ని సం
స్కారముచేసినారు; సిత జాతికి నీతియటంచు నున్నదే.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. జలియన్ వాలాబాగ్ దురంతాన్ని సవివరంగా తెల్పండి. {Q NO 26 }

**III. సృజనాత్మకత**

1. మీకు నచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడిని ప్రశంసిస్తూ, అభినందన పత్రం రాయండి. {Q NO 30 }

## 4 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

1. జలియన్ వాలాబాగ్ పాఠ్యాంశ కవి గురించి రాయండి? {Q NO. 4}

## 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. కురుక్షేత్ర <u>సంగ్రామం</u>లో రుధిరం ఏరులై పారింది. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)
   అ) రక్తం ఆ) ఖడ్గం ఇ) యుద్ధం ఈ) మరణం
2. వర్షాలు లేక పంటలు పండక <u>కాటకం</u> విలయ తాండవం చేస్తుంది. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)
   అ) కాలం ఆ) అతివృష్టి ఇ) అనావృష్టి ఈ) కీటకం

**మరికొన్ని అర్థాలు**

3. సితజాతి 4. తులువ

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. సమస్త ప్రాణులకు <u>ఉదకం</u> ఎంతో అవసరం. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)
   అ) నీరు, జలం ఆ) ఉదరం, కడుపు ఇ) సముద్రం, జలధి ఈ) నది, వాహిని
2. అమెరికా ఇరాన్ మధ్య <u>రణం</u> కారణంగా ఎంతో మంది మరణించారు. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)
   అ) ప్రాణం, ఆయువు ఆ) యుద్ధం, సమరం ఇ) బాంబులు, కత్తులు ఈ) సైనికులు, పోరు

**మరికొన్ని పర్యాయపదాలు**

3. పయోధరం 4. ఆర్తి

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

1. విలువిద్దెలో కిరీటికి సాటిలేరు. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)
   అ) మిద్య ఆ) విద్య ఇ) విదియ ఈ) చదువు
2. కబందుడు అనే రాక్షసుడు రామలక్ష్మణుల మీదికి దూకాడు. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)
   అ) రావణుడు ఆ) నీచుడు ఇ) రక్కసుడు ఈ) మారీచుడు
3. చండికా 4. దోషి

**నానార్థాలు {Q.NO.10}**

1. నేడు పెద్ద పట్టణాల్లో గజం భూమి వేల రూపాయల ఖరీదు చేస్తున్నది. (గీత గీసిన పదానికి నానార్థాలు రాయండి)
   అ) ఏనుగు, హస్తము ఆ) మూడు అడుగుల కొలత, ఏనుగు
   ఇ) ఏనుగు, కేసరి ఈ) మూర, బార
2. ప్రహ్లాదుడు హరి నామస్మరణ చేసేవాడు.(గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)
   అ) విష్ణువు, చక్రం ఆ) శివుడు, ఇంద్రుడు
   ఇ) విష్ణువు, కోతి ఈ) విష్ణువు, శివుడు

**III. సృజనాత్మకత**

**జాతీయాలను గుర్తించండి,విడిగా రాయండి {Q NO. 32 }**

1. యుద్ధంలో వీరులు వెన్నుచూపు చూపడం ఓటమికి సంకేతం .
2. కొందరికి అమాయకులను మోసం చేయడం ఉగ్గుపాలతో పెట్టిన విద్య.
3. ప్రయత్నం చేయకుండా ఫలితం కోసం అంగలార్చరాదు.

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. అనవసరపు వాగ్వాదం మంచిది కాదు. (గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)
   అ) వాగ్ + వాదం ఆ) వాక్ + యుద్ధం ఇ) వాక్ + వాదం ఈ) వాక్ + వివాదం
2. కింది పదాలలో సరళాదేశ సంధికి చెందిన పదాన్ని గుర్తించండి.
   అ) జగన్మాత ఆ) రణంబిది ఇ) అజంతం ఈ) పాలుఁజేసి
3. శివాజీ శత్రువులపై ధ్వజమెత్తి విజయం సాధించారు (గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి
   అ) అత్వ సంధి ఆ) గుణ సంధి ఇ) ఉత్వ సంధి ఈ) ఇత్వ సంధి
4. కవటాకులు 5. ఉద్యద్భక్తి 6. హృద్ద్వారం

**సమాసాలు {Q.NO.15, 16}**

1. శౌర్యపరాక్రమములు విజేతకు అలంకారాలు.(గీతగీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి)
   అ) శౌర్యంతో పరాక్రమం ఆ) శౌర్యం వలన పరాక్రమం
   ఇ) శౌర్యం యొక్క పరాక్రమం ఈ) శౌర్యమును, పరాక్రమమును

2. ఘోరరణం వలన ప్రజలు నష్టపోతారు (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)
   అ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం    ఆ) చతుర్థీ తత్పురుష సమాసం
   ఇ) తృతీయ తత్పురుష సమాసం    ఈ) ప్రథమ తత్పురుష సమాసం

**మరికొన్ని సమాసాలు**

3. శుద్ధాంతకాంత    4. పాపఫలం    5. దేహపంజరం    6. రాకాసిమూక

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి. {Q.NO.1}**

ప్రళయపయోదముల్ గురియు భంగి ఫరంగి పిరంగిగుండ్ల గుం
డెలదర దేహపంజరము డిల్లగ జల్లెడరీతి మార్చినన్
సొలసియు నిస్సురుస్సురని స్రుక్కఁడు చిక్కఁడు వైరిచేతికిన్
బలవదరిప్రభంజనుఁడు భారతవీరుఁడు మాటలేటికిన్.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q NO .26 }**

1. ఆంగ్లేయుల నిరంకుశత్వ పాలనలో భారతీయుల పరిస్థితిని మీ సొంతమాటల్లో రాయండి.
2. స్వాతంత్ర్య ఉద్యమంలో తెలుగు నేలపై పోరాడిన యోధుల జీవితాలను ప్రస్తావించండి.

**III. సృజనాత్మకత**

కింది ప్రశ్నలకు గురించి సృజనాత్మకంగా సమాధానాలు రాయండి.

1. ఆంగ్లేయుల దురాగతాలను వ్యతిరేకిస్తూ భారత వీరుడి ఏకపాత్రాభినయాన్ని రాసి, ప్రదర్శించండి. **{Q NO.30}**

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**వ్యుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

1. మూగజీవాలను హింసించుట మహా పాతకము. (గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)
   అ) పతనమునకు కారణం అగునది    ఆ) అభివృద్ధి చేయునది
   ఇ) పాపం లేనిది    ఈ) పుణ్యం ఇచ్చేది
2. హిమాలయాలు నీహారముతో కప్పబడి ఉంటాయి. (గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)
   అ) శరీరంతో కప్పబడునది    ఆ) నీటిలో కరుగునది
   ఇ) అగ్నిచే మిక్కిలి దహింపబడునది    ఈ) వాయువులో కలిసిపోయేది
3. దేవతల పానీయము అమృతము. (గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)
   అ) పానము చేయబడేది    ఆ) మరణంతో కూడినది
   ఇ) నీటిని ఇచ్చునది    ఈ) ద్రవమై ఉండునది

**II. సున్నితత్వం**

**అలంకారాలను గుర్తించి, లక్షణం రాయండి. {Q.NO 28 }**

1. దు:ఖ సముద్రము భారతీయ హృద్ద్వారము సొచ్చి యగ్నివలె జ్వాలలు వీచుచునున్న దెంతయున్

**ఛందస్సు {Q.NO 29}**

**కింది పద్యపాదాలకు గణవిభజన చేసి గురువు,లఘువులు గుర్తించి, ఏ పద్యపాదమో రాయండి.**

1. రౌలటుశాసనంబు సమరంబునగెల్చినదాని కంకుగా
2. జలియను బాగులో జనుల జంపిన రక్తము వర్షపాతముం

# 6. చేజారిన బాల్యం

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. {QNO.2}**

1. ఒక రోజున పాఠాలు చెప్పడం అయిపోయాక, యింకా చీకటి పడలేదు కదా! అని బొమ్మలు వెయ్యమన్నారు. నేను విమానం బొమ్మ, ఇల్లు బొమ్మ, కిరసనాయిలు బుడ్డిదీపం బొమ్మా వేసాను. యుద్ధం రోజులు, తరచుగా ఆకాశంలో కాస్త కిందనించి విమానాలు ఎగురుతుండగా చూసినందువల్లనో ఏమో! అది వేసాను. మా ప్రయివేటు చెప్పే అరుగు ఎదురుగా రోడ్డుమీద కిరసనాయిలు వీధి దీపం వుంది. అప్పుడే ఒకాయన చిన్ననిచ్చెనతో వచ్చి బుడ్డి దీపంలో కిరసనాయిలు వేసి వెళ్ళడం చూసినందువల్ల మనసులో ఆ రూపం మెదిలి దాని బొమ్మ వేసాను. ఆ రోజుల్లో మావూళ్ళో పెద్దపెద్ద రోడ్లలో మాత్రమే కరెంటు దీపాలు ఉండేవి. మిగతా వీధులన్నిట్లో కిరసనాయిలు దీపాలే.

**ప్రశ్నలు :**

అ) బొమ్మలు ఎప్పుడు వెయ్యమన్నారు ?

ఆ) రచయిత విమానం బొమ్మ వేయడానికి కారణం ఏమిటి ?

ఇ) కరెంటు దీపాలు ఎక్కడ ఉండేవి ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

2. సాహిత్యానికి సంబంధించి కూడా నాలో బాల్యంలోనే బీజాలు పడ్డాయి. మిషనరీ స్కూల్లో ఆరో తరగతో ఏడో తరగతో చదువుకొంటున్న రోజులు. మా యింటి దగ్గరే వుండే ప్రకాశరావు, అప్పారావు అనే బాల్యమిత్రులు పిల్లల కోసం నెలనెలా ఒక చేతివ్రాత పత్రిక తీసుకువద్దాం అన్నారు. చందమామ, బాల, పాపాయి అనే పత్రికలు చదివి అందులోలాంటి రచనలు అటూయిటూ మార్చి కొత్తది తయారుచేసే పని ప్రకాశరావుదీ, నాదీ. అప్పారావు దస్తూరీ ముత్యాల కోవలాగ వుంటుంది. గనుక, వాటిని చందమామ పత్రికసైజు కాగితాల మీద అందంగా రాసే పని అతనిది. లోపల అక్కడక్కడ చిన్న చిన్న బొమ్మలు వేసి, అట్టమీద బొమ్మ రంగుల్లో వేసి పుస్తకంగా కుట్టి గోదావరి ఒడ్డున రామకృష్ణా మిషన్ వారి రీడింగ్ రూంలో పెట్టేవాళ్ళం.

**ప్రశ్నలు :**

అ) రచయితకు సాహిత్య బీజాలు ఎప్పుడు పడ్డాయి ?

ఆ) రచయిత బాల్యమిత్రులు ఎవరు ?

ఇ) ఏ పత్రికను చదివి రచనలు చేశామని రచయిత చెప్పుకొచ్చారు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

3. ఇప్పటి నాకూ, నా బాల్యానికీ మధ్య నాలుగున్నర దశాబ్దాల దూరం వుంది. ఇన్నేళ్ళలో దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. నాలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. ఎన్నెన్నో

ప్రభావాలు నా మీద పడ్డాయి. కొత్త కొత్త అభిరుచులు ఏర్పడ్డాయి. కొత్తమిత్రులు ఏర్పడ్డారు. అయినా బాల్యమిత్రుల్ని నేను వదులుకోలేదు. వాళ్ళూ నన్ను వదిలేయలేదు. నా మట్టుకు నాకు బాల్యంలో పెనవేసుకున్న స్నేహాలే ఇప్పటికీ, ఏ మాత్రం సడలిపోకుండా అలాగే కొనసాగుతూ వస్తున్నాయనిపిస్తుంది. స్నేహం స్నేహం కోసమే చేయడం ఒక్క బాల్యంలోనే వుంటుందని నేను అనుకుంటూ వుంటాను.

**ప్రశ్నలు .**

అ) నాలుగున్నర దశాబ్దాల్లో ఏయే రంగాలలో మార్పులు వచ్చాయి ?

ఆ) ఇప్పటికీ, ఏమాత్రం సడలిపోకుండా అలాగే పెనవేసుకుని ఉండే స్నేహాలు ఏవి ?

ఇ) స్నేహం స్నేహం కోసమే చేయడం బాల్యంలోనే ఉంటుంది – అన్నది ఎవరు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు ఎనిమిది నుండి పది వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. వీర్రాజుగారి సృజనాత్మకతశక్తిని గురించి రాయండి. **{Q NO. 27}**

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు సృజనాత్మకంగా సమాధానాలు రాయండి.**

1. మీ అభిరుచులేమిటి? మీ చదువును, అభిరుచులను ప్రోత్సహించిన వారి గురించి రాయండి. **{Q NO 30 }**

**4 మార్కుల ప్రశ్న**

**I. అవగాహన**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q NO 5 }**

1. **వ్యాసం ప్రక్రియ గురించి రాయండి**

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. పిల్లలు <u>నిష్కల్మషంగా</u> ఉంటారు. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)

   అ) కల్మషం ఉన్నవారు  ఆ) మోసం చేసేవారు

   ఇ) కల్మషం లేనివారు  ఈ) పసివారు

2. మంచి ప్రవర్తనకు చిన్నతనంలోనే <u>బీజం</u> పడాలి. (గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)

   అ) కాయ  ఆ) విత్తనం  ఇ) పువ్వు  ఈ) మొక్క

3. అనుభవం అనేది జీవితంలో <u>ఉత్తరోత్తర</u> వస్తుంది. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)

   అ) వెనుక  ఆ) ముందు ముందు

   ఇ) ఎల్లుండి  ఈ) వాయిదావేయడం

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. ఈ <u>సంవత్సరం</u> వర్షాలు తగ్గుతాయి అంటున్నారు . (గీత గీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించండి)

   అ) వాన, ఏడాది  ఆ) అబ్ది, ఏడాది  ఇ) ఏడాది, అబ్దము  ఈ) నెలలు, వారాలు

2. డెందమునకు శాంతి అవసరం. (గీత గీసిన పదానికి పర్యాయ పదాలను గుర్తించండి)

   అ) ఎద, హృదయం ఆ) మనసు, మార్పు ఇ) కాలు, మనసు ఈ) తల, కాలు

3. అధిక వృష్టి వల్ల వాగులు పొంగి పొర్లాయి.

4. కోరిక నెరవేరాలంటే కష్టపడాలి.

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

1. మనిషికి సంపద వలన గరువము పెరిగే అవకాశం ఉంది. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)

   అ) గౌరవం ఆ) గారవం ఇ) గర్వం ఈ) గృహం

2. పరతంత్రం అంటే బానిసత్వమే (గీత గీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించి రాయండి)

   అ) వంతు ఆ) దాస్యం ఇ) తంతు ఈ) వింత

**III. సృజనాత్మకత**

**జాతీయాలను గుర్తించండి. {QNO 32 }**

1. కొందరు ఏ చీకుచింతా లేకుండా జీవిస్తారు.
2. చక్కటి దస్తూరికి చిన్నప్పుడే మూలబీజాలు పడాలి.
3. సూర్యవంశీ సిక్సర్లు కొట్టడంలో చేయితిరిగిన ఆటగాడు.
4. సెల్ ఫోన్ కారణంగా మన జీవితం చేజారిపోనీయకూడదు.

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. అప్పుడప్పుడు రక్తదానం చేయాలి. (గీత గీసిన పదానికి విడదీసిన పదాలను గుర్తించండి)

   అ) అప్పుడ + అప్పుడు ఆ) అప్పుడు + అప్పుడు

   ఇ) అ + ప్పుడప్పుడు ఈ) అప్పడు + డుప్పుడు

2. కింది పదాల్లో గసడదవాదేశ సంధి పదాన్ని గుర్తించండి.

   అ) తల్లిదండ్రులు ఆ) చేయునతడు ఇ) రాఁగలడు ఈ) పల్లెటూరు

3. మంచిపనులు ఎప్పుడైనా చేయవచ్చు. (గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)

   అ) వృద్ధి సంధి ఆ) ఉత్వ సంధి ఇ) గుణసంధి ఈ) ఆమ్రేడిత సంధి

4. దేశోన్నతిని చూసి గర్వపడు. (గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)

   అ) వృద్ధి సంధి ఆ) ఉత్వ సంది ఇ) గుణసంధి ఈ) పడ్వాది సంధి

**సమాసాలు {Q.NO.15, 16}**

1. మా బడికి నాలుగుదిక్కులు పచ్చని చెట్లు ఉన్నాయి.(గీత గీసిన పదానికి విగ్రహవాక్యం గుర్తించండి)

   అ) నాలుగు సంఖ్య గల దిక్కులు　　ఆ) నాలుగనెడిదిక్కులు

   ఇ) నాలుగే దిక్కులు　　ఈ) నాలుగు వైపుల దిక్కులు

2. ఉత్తమ సాహిత్యాభిరుచి మానసిక వికాసానికి దారితీస్తుంది. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)

   అ) సప్తమీ తత్పురుష సమాసం　　ఆ) రూపక సమాసం

   ఇ) ద్విగు సమాసం　　ఈ) ద్వంద్వ సమాసం

3. చేతిరాత　4. నిష్కల్మషము　5. చిన్నపిల్లలు　6. అబద్ధం

7. శక్తిసామర్థ్యాలు　8. అమాయకము　9. బాల్యమిత్రులు

**LEVEL-2 : SHINING STAR**

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

1. వీర్రాజుగారి సాహిత్యాభిరుచిని వివరించండి. **{Q NO 27}**

**III. సృజనాత్మకత**

1. మీరు చూసిన చిత్రకళా ప్రదర్శన గురించి పత్రికకు ఒక వ్యాసం రాయండి.

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

ఆ) కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి.

1. తల్లిదండ్రులు　2. ఇన్నేళ్ళు　3. పుస్తకాలు　4. చిన్నప్పుడు

5. సాహిత్యాభిమానం

**కింది ప్రత్యక్ష వాక్యాన్ని పరోక్ష వాక్యంగా రాయండి {Q NO 22}**

1. కుక్క "భౌభౌ "అని అరుస్తుంది,

2. కోడి" కొక్కురోకో" అని కూస్తుంది.

# 7. ప్రకృతి సందేశం

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి.** {Q.NO:26}

"ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి

**III. సృజనాత్మకత**

**కింది సృజనాత్మక ప్రశ్నకు జవాబులు రాయండి** {Q.NO:30}

ప్రకృతిలో మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని వర్ణిస్తూ రాయండి?

**I. అవగాహన**

**4 మార్కుల ప్రశ్నలు**

**కింది ప్రశ్నకు నాలుగు వాక్యాలలో జవాబులు రాయండి**

ప్రకృతి సందేశం పాఠ్యభాగ కవి గురించి రాయండి {Q.NO:04)

**I. అవగాహన**

**1 మార్కు ప్రశ్నలు**

**అర్థాలు {Q.NO.7}**

1. పికము పంచమ స్వరంలో పాట పాడింది. (గీతగీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)
   అ) పిట్ట ఆ) కాకి ఇ) కోయిల ఈ) ఉడుత ( )
2. బాలుడు ముకురంలో తన ముఖమును చూస్తున్నాడు. (గీతగీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.)
   అ) అద్దం ఆ) కూజా ఇ) నీరు ఈ) దువ్వెన

**మరికొన్ని అర్థాలు**

1. నెమ్మి 2. సరోవరం 3. నెత్తావి

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. రజని ధరణి అంతా కమ్ముకున్నది. (గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలను గుర్తించండి)
   అ) రాత్రి,పగలు ఆ) చీకటి, వెలుగు ఇ) రాత్రి, రేయి ఈ) రేయి, పగలు ( )
2. తిరుపతిలో ఏడు కొండలు ఉన్నాయి (గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలను గుర్తించండి)
   అ) బొమ్మలు, ఆట వస్తువులు ఆ) దేవుడు,వేల్పు
   ఇ) తిరుమల, తిరుపతి ఈ) పర్వతం, గిరి

1. అడవులు 2. ఆట 3. పుష్పాలు

**ప్రకృతి - వికృతి {Q.NO.9}**

అ) ఆకాశంలో మొగులు చాటుగా విమానం పోతుంది. (గీతగీసిన పదానికి సరైన ప్రకృతి పదాన్ని గుర్తించండి)
   అ) మిగులు ఆ) మేఘము ఇ) మౌళిక ఈ) నక్షత్రము

ఆ) కూచిపూడి <u>నాట్యం</u> ప్రసిద్ధ కళారూపం (గీతగీసిన పదానికి సరైన వికృతి పదాన్ని గుర్తించండి)

అ) నటన ఆ) రూపం ఇ) వ్యాఖ్యానం ఈ) నట్టువ

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. కవిత – కయిత 2. సంభ్రమము – సంబరము

**II. సున్నితత్వం**

అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. {Q.NO:28)

గుసగుసలతో కొమ్మ కొమ్మపై నివసించి

ముక్కులానించు లకుముకి పిట్ట దంపతులు

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. <u>మతములన్ని</u> ఒక్కటే (గీతగీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)

అ) మతము + అన్ని ఆ) మత + అన్ని

ఇ) మతములు + అన్ని ఈ) మతాలు + న్ని

2. కింది పదాలలో 'పద్వాది సంధి'కి చెందిన పదాన్ని గుర్తించండి.

అ) భయపడు ఆ) దేవాలయము

ఇ) నీవెవరు ఈ) ఆహాహా

3. విజయవాడ ఇంద్రకీలాద్రిపై <u>కొలువైన</u> దేవత దుర్గమ్మ (గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)

అ) అత్వ సంధి ఆ) ఉత్వ సంధి ఇ) ఇత్వ సంధి ఈ) యడాగమ సంధి ( )

**మరికొన్ని సంధులు**

1. పూదేనె 2. లతాళి 3. సందేహము + పడు

4. కష్టము + పడు 5. ఇష్టము + పడు

**సమాసాలు {Q.NO.15, 16}**

1. రాత్రివేళ <u>గగనకాంత</u> నక్షత్రాలతో మెరుస్తుంది (గీతగీసిన పదానికి విగ్రహవాక్యాన్ని గుర్తించండి)

ఆ) గగన యొక్క కాంత ఆ) గగనమందుకాంత ఇ) గగనమనెడి కాంత ఈ) గగనము వలన కాంత

2. <u>సమతామమతలు</u> భారతీయుల జీవనాడులు (గీతగీసిన పదం ఏ సమాసానికి చెందినదో గుర్తించండి)

అ) ద్విగు సమాసం ఆ) రూపక సమాసం ఇ) అవ్యయీభావ సమాసం ఈ) ద్వంద్వ సమాసం

**మరికొన్ని సమాసాలు**

1. మేఘమాలికలు 2. సుందరమేఘాలు 3. కుటిలబుద్ధి 4. తిండిగింజలు

5. అనురాగ సాగరం 6. ఆజానుబాహుడు 7. ముక్కంటి 8. చతుర్ముఖుడు 9. పద్మాక్షి

LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి.** {Q.NO:26}

ఐకమత్యాన్ని గురించి ఏవి ఎలా బోధిస్తున్నాయో రాయండి?

**III. సృజనాత్మకత**

కింది సృజనాత్మక ప్రశ్నలకు జవాబులు రాయండి, {Q.NO:30}

"పరితపిస్తున్న పర్యావరణం-ప్రకృతిని కాపాడుకోవలసిన తరుణం" ఈ అంశంపై ప్రసంగ వ్యాసం రాయండి.

**I. అవగాహన**

**2 మార్కుల ప్రశ్నలు**

**నానార్థాలు {Q.NO.10}**

1. అస్తమించే సూర్యుని కాంతి అరుణం (గీతగీసిన పదానికి సరైన నానార్థాలను గుర్తించండి)

అ) ఎరుపు, బంగారం ఆ) బొల్లి, కుష్ఠు వ్యాధి ఇ) సూర్యుడు, చంద్రుడు ఈ) రాత్రి, పగలు ( )

2. ఐకమత్యమే మన మతం (గీతగీసిన పదానికి సరైన నానార్థాలను గుర్తించండి)

అ) అభిప్రాయం. శాస్త్రం ఆ) కులం, మతం

ఇ) విధానం,కోరిక ఈ) కులం, తీరిక

**మరికొన్ని నానార్థాలు**

1. కొమ్మ 2. నెమ్మి 3. గగనం

**వ్యుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

అ) నల్లని మేఘం సుందరంగా ఉంటుంది. (గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)

అ) ఆకాశంలో తిరిగేది (పక్షి) ఆ) వర్షములచే భూమిని తడుపునది (మేఘం)

ఇ) విశ్వమును ధరించునది (ధర్మం) ఈ) అంతటా వ్యాపించినవాడు (శివుడు)

ఆ) వసంత కాలంలో పికము మధురంగా గానం చేస్తుంది (గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)

అ) జూలు కలిగినది (సింహం) ఆ) భుజముతో పాకునది (పాము)

ఇ) తొండము కలిగినది (ఏనుగు) ఈ) చాటు నుండి కూయునది (కోయిల)

**మరికొన్ని వ్యుత్పత్త్యర్థాలు**

1. అచలము 2. సమరం

# 8. జీవని

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** {Q.NO 2}

1. విశ్వనాథంగారు గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్త, జీవని వ్యక్తిత్వ వికాసానికి ఆయన చేస్తున్న ప్రయోగాలు, పాప పెంపకానికిచ్చే సూచనలు ఫలితంగా జీవనిలో మార్పులు రాసాగాయి. ఆ మార్పులు నాలో గొప్ప అనుభూతిని కల్గించాయి. సత్తువలేని జీవకణాల్లో కొద్దికొద్దిగా ఊపిరి రగిలి, నెమ్మదిగా నాలుగేళ్ళకు అడుగులు వేయడం నేర్చుకుంది జీవని. అదొక మహాపోరాటం. వెదురుబొంగు వేణువుగా కావడానికి పడిన శ్రమ. లేశమైనా వెలుగు సోకని అంధకారంలో పడుతూ చేస్తున్న ప్రయాణం.

**ప్రశ్నలు:**

అ) జీవని వ్యక్తిత్వ వికాసానికి ప్రయోగాలు చేస్తున్నదెవరు ?

ఆ) "ఆ మార్పులు నాలో గొప్ప అనుభూతిని కల్గించాయి" అని అన్నదెవరు ?

ఇ) జీవని ఎన్నేళ్ళకు అడుగులు వేయడం నేర్చుకుంది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

2. ఆ రోజు ఆదివారం. ఆ వేళ ఆకాశం కూడా హాలిడే మూడ్‌లో వుంది. తూర్పున సూర్యనేత్రం ఇంకా తెరుచుకోలేదు. జీవని ఇంకా నిద్ర లేవలేదు. ఎదురు చూడని అతిథిలా కాలింగ్ బెల్ మోగింది. తలుపు తీస్తే, జీవని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు, క్లాస్ టీచర్ మాలినీ రావు, ఆర్ట్ టీచర్ మణిభూషణ్ మొదలైనవారు అహ్లాదకరమైన చిరునవ్వులతో ప్రత్యక్షమయ్యారు. ఆశ్చర్యం! ఓ వైపు ఉద్వేగం ఆ క్షణం. శుభాకాంక్షలు లలిత గారూ! జీవని పెయింటింగ్‌కి అంతర్జాతీయ గుర్తింపు వచ్చింది. 'అమ్మ' అనే తన పెయింటింగ్‌కి సోవియట్ లాండ్ చిల్డ్రన్స్ పెయింటింగ్స్ అవార్డు వచ్చింది.

**ప్రశ్నలు.**

అ) చిరునవ్వులతో ప్రత్యక్షమైంది ఎవరు ?

ఆ) జీవని పెయింటింగ్‌కి ఎలాంటి గుర్తింపు వచ్చింది ?

ఇ) జీవని పెయింటింగ్‌కి ఏ అవార్డు వచ్చింది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 27}

1 . జీవనిని ఉన్నతంగా తీర్చిదిద్దడంలో తల్లి పాత్రను వివరించండి?

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 30}

1. జీవని పాఠంలోని సన్నివేశాల ఆధారంగా లలిత, విశ్వనాథం మధ్యచర్చను సంభాషణ రూపంలో రాయండి.

**I. అవగాహన**

**4 మార్కుల ప్రశ్నలు**

**నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q.NO 5}**

కథ/కథానిక ప్రక్రియను వివరించండి?

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. వెన్నెలరాకతో అంధకారం తొలిగిపోయింది. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)
   అ) వెలుగు ఆ) చీకటి ఇ) వెన్నెల ఈ) కాంతి
2. కష్టకాలంలోనే ఆత్మస్థైర్యం కలిగి ఉండాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)
   అ) ధైర్యం ఆ) భయం ఇ) గౌరవం ఈ) అభయం

**మరికొన్ని అర్థాలు**

1. వేణువు 2. లేశము 3. విన్యాసాలు

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. సూర్యుడు పగటికి రాజు. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.)
   అ) రవి, భానుడు ఆ) తక్రము, మజ్జిగ
   ఇ) నీళ్ళు, సలిలము ఈ) నెయ్యి, ఘృతము
2. శిక్షణ లేకుండా ఏ విద్య పూర్తికాదు.
   అ) తర్ఫీదు, అభ్యాసం ఆ) తర్ఫీదు, బాధ్యత ఇ) శిక్షణ, ప్రయత్నం ఈ) అభ్యాసం, బాధ్యత

**మరికొన్ని పర్యాయపదాలు**

1. కోరిక 2. క్షుధ

**ప్రకృతి - వికృతులు {Q.NO.9}**

1. భాగవతంలో కృష్ణ లీలలు అబ్బురంగా తోస్తాయి. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి).
   అ) ఆశ్చర్యం ఆ) అక్కజం ఇ) అద్భుతం ఈ) అతిశయం
2. ఆకాశంలో పక్షి ఎగురుతోంది. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి).
   అ) పక్కము ఆ) పక్కి ఇ) పగిది ఈ) పరుషము

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. వైద్యుడు - వెజ్జు 2. అర్ధరాత్రి - అద్దమరేయి 3. ఆశ్చర్యం - అచ్చెరువు

**వ్యుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

1. గురువును పూజించాలి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి).
   అ) స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు (శివుడు)
   ఆ) అన్నిటినీ తెలిసినవాడు (పండితుడు)
   ఇ) రహస్యమున కార్యాలోచనము చెప్పువాడు (ప్రధాని)
   ఈ) అజ్ఞానాంధకారం తొలగించేవాడు (ఉపాధ్యాయుడు)
2. ఆకాశంలో పక్షులు విహరిస్తున్నాయి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి).
   అ) స్వయంగా వెలుగునది (నక్షత్రం) ఆ) పక్షములు కలిగినది (పక్షి)
   ఇ) కిరణాలు కలిగినది (సూర్యుడు) ఈ) దీనిలో సూర్యచంద్రులు విహరిస్తారు (గగనం)

**మరికొన్ని వ్యుత్పత్త్యర్థాలు**

1. అమృతం  2. విశ్వనాథుడు

**II. సున్నితత్వం**

**అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. {Q.NO. 28}**

1. శత్రువును మిత్రుని విపత్తును జయింపుము రంజింపుము భంజింపుము.
2. గజకచ్ఛపమాషికంబులు వనజలబిలములందు ప్రవేశించాయి.
3. సూర్య చంద్రులు దివారాత్రములకు అధిపతులు.

**III. సృజనాత్మకత**

**జాతీయాలు {Q.NO 32}**

1. తరగతి గదిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. (వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి).
2. సభికుని ప్రసంగానికి సభ అంతా చప్పట్లతో మారుమ్రోగింది,
3. తమ్ముడు చేసిన మోసం అన్నకు మనసులోముల్లు గా గుచ్చుకుంటుంది
4. ఉద్యోగ అవకాశం ఒక్క మార్కులో చేజారిపోయింది

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. మీరు ఈ పని ప్రత్యేకంగా చేయాలి. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి)

   అ) ప్ర + ఏకం  ఆ) ప్రతి + ఏకం  ఇ) ప్రత్య + కం  ఈ) ప్రత్యే + ఎకం

2. కింది పదాలలో రుగాగమ సంధికి చెందిన పదాన్ని గుర్తించండి.

   అ) సైనికురాలు  ఆ) దీపాలు  ఇ) మేనత్త  ఈ) అత్యంత

3. కుటుంబమంతా సంతోషంగా ఉన్నారు. (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి)

   అ) రుగాగమసంధి  ఆ) యణాదేశసంధి  ఇ) ఉత్వసంధి  ఈ) ఇత్వసంధి

**మరికొన్ని సంధులు**

1. ఎండుటాకులను  2. అప్పుడప్పుడు  3. ఒక + అప్పుడు  4. అవసరము + ఐన
5. అవయవాలు

**సమాసాలు {Q.NO.15, 16}**

1. మృదుమధురంగా మాట్లాడడం సాధుజనుల స్వభావం. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి)

   అ) మృదువైన మధురం  ఆ) మృదువులో మధురం

   ఇ) మృదువుయును, మధురమును  ఈ) మృదువైనది, మధురమైనది

2. పిల్లల ప్రపంచం ఆనందమయముగా ఉంటుంది. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)

   అ) ద్వంద్వ సమాసం  ఆ) షష్ఠీతత్పురుష సమాసం

   ఇ) ద్విగు సమాసం  ఈ) అవ్యయీభావ సమాసం

**మరికొన్ని సమాసాలు**

1. ఐదునెలలు  2. జ్ఞానదీపం  3. అనూహ్యం

**కింది సామాన్యవాక్యాలను సంశ్లిష్ట వాక్యాలుగా మార్చి రాయండి.** {Q NO 20}

జీవని చిత్రాలెన్నో గీసింది. జీవని ప్రథమ బహుమతి పొందింది. (సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి) .

1. రేష్మ ఆసుపత్రికి వెళ్ళింది. రేష్మ పరీక్షలు చేయించుకుంది.
2. విశ్వనాథం జీవని ఇంటికి వచ్చాడు. విశ్వనాథం జీవనికి సహాయం చేశాడు.
3. పిల్లలందరూ ఒక చోట చేరారు. పిల్లలందరూ బొమ్మలతో ఆడుకుంటున్నారు.
4. ఆమె పాపకు చేయూతనిచ్చింది. ఆమె పాపను చక్కగా పెంచింది.

**ఏ రకమైన సామాన్య వాక్యం** {Q NO 23,24 &25}

( ఏ రకమైన వాక్యమో రాయండి)

1. పాపాయి నడవగలదు.
2. పిల్లలూ మీరందరూ ఆడుకోవచ్చు.
3. వాన వస్తుందో! రాదో!
4. వర్షాలు కురవక పంటలు పండలేదు.
5. ఆహా! ఆ చిత్రం ఎంత బాగుందో!
6. వర్షాలు కురవక పంటలు పండలేదు.

1) హేత్వార్థక వాక్యానికి ఉదాహరణ రాయండి.
2) ఆశ్చర్యార్థక వాక్యానికి ఉదాహరణ రాయండి
3) అనుమత్యర్థక వాక్యానికి ఉదాహరణ రాయండి.
4) సందేహార్థక వాక్యానికి ఉదాహరణ రాయండి.

{Q NO 25}

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 27)}

జీవని పాఠంఆధారంగా మీరుగ్రహించిన విషయాలను సొంతమాటల్లో రాయండి.

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 30)}

మీ పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు నీవు ఎలా తోడ్పడతావు?

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**నానార్థాలు {Q.NO.10}**

1. గారడివారు రకరకాల విన్యాసాలు చేస్తారు. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి).

అ) చక్కనిప్రదర్శన, రచన ఆ) భూమి, వెల ఇ) పండు, ప్రయోజనం ఈ) ఆకాశం, శూన్యం

**మరికొన్ని నానార్థాలు**

1. అమృతం 2. మబ్బు

# 9. రాజధర్మం

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO.26}

యామునాచార్యులు చెప్పిన రాజనీతి సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO. 30}

మీరే పాఠశాలకు నాయకులైతే ఏయే కార్యక్రమాలను ఏ విధంగా నిర్వహిస్తారో తెలియజేస్తూ ఒక వ్యాసం రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO.4}

రాజధర్మం పాఠ్యభాగ కవిని గురించి రాయండి.

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు** {Q.NO.7}

1. మన స్వప్నం సాకారం కావడానికి బాగా కృషిచేయాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి.)

   అ) గురువు  ఆ) కల  ఇ) ప్రణాళిక  ఈ) అభిరుచి

2. కష్టసమయంలో హితుల సలహాలను పొందాలి (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.)

   అ) శత్రువులు  ఆ) బంధువులు  ఇ) మేలుకోరేవారు  ఈ) పక్కింటివారు

**మరికొన్ని అర్థాలు**

1. కాపురుషుడు  2. వృషలు  3. ఆస్థ  4. భిషక్కులు

**పర్యాయపదాలు** {Q.NO.8}

1. క్షితిని పాలించువాడు రాజు. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.)

   అ) నేల, భూమి  ఆ) ధరణి, మజ్జగ  ఇ) సమూహం, మంద  ఈ) నెయ్యి, పుతము

2. పెళ్ళి బృందములో పిల్లల అల్లరి ఎక్కువగా ఉంది. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.)

   అ) సమూహము, గుంపు  ఆ) అందరూ, అంతం

   ఇ) కొందరు, కొంత  ఈ) ఎక్కడ, ఎవరు

**మరికొన్ని పర్యాయపదాలు**

1. కలన / కలను  2. వ్రాతము

**ప్రకృతి - వికృతులు {Q.NO.9}**

1. రాముని చేతిలో నీలపు ముత్తెములు ఉన్నాయి. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి.)

   అ)మౌక్తికము   ఆ) మత్సరము   ఇ) మత్స్యము   ఈ) మాతంగము

2. భారత దేశము జంబూ ద్వీపంలో ఉన్నది. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి.)

   అ) దీవి   ఆ) దివి   ఇ)భువి   ఈ) కవి

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. పశువు – పసరము   2. శక్తి – సత్తువ   3. నిద్ర – నిదుర

**వ్యుత్పత్త్యర్థాలు {Q.NO.11}**

1. యుగంధరుడు గొప్ప మంత్రి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)

   అ) స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు (శివుడు)

   ఆ) పురమునకు హితము చేయువాడు (బ్రాహ్మణుడు)

   ఇ) అన్నిటినీ తెలిసినవాడు (పండితుడు)

   ఈ) రహస్యమున కార్యాలోచనము కలవాడు (సచివుడు)

2. ఎండాకాలంలో భూరుహముల విలువ తెలుస్తుంది (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)

   అ) కిరణములతో ప్రకాశించేది (చంద్రుడు)  ఆ) రేకులు కలిగినది (పద్మం)

   ఇ) భూమి నుండి పుట్టునది (చెట్టు)   ఈ) ఆకాశం లో విహరించేది (పక్షి)

**మరికొన్ని వ్యుత్పత్త్యర్థాలు**

1. పురోహితుడు   2. మంత్రి   3. నృశంస్యము   4. భూరుహము

**II. సున్నితత్వం**

**అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి. {Q.NO.28}**

1. రాజు కువలయానందకరుడు
2. లేమా! దనుజులగెలువఁగలేమా?
3. ప్రాయము జలకల్లోల ప్రాయము

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**1. కింది పద్యానికి ప్రతిపదార్థాలు రాయండి.** {Q.NO.1}

నీతిం దాన తలంచి చేయఁ బని గానీ కాకపోనీ బల
వ్రాతార్థాఢ్యత నెమ్మి నుండ కొరుఁ బ్రోవన్మంత్రి యంచుం గుణా
తీతుం గుమ్మడికాయ యంత యగు ముత్తెంబై మనం బేర్చ న
ట్లే తా నాతనిచేతిలో బ్రతుకువాఁడే యాఁ జుమీ మీఁదఁటన్

**II. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO.26}

2. అనుచరులు ఎన్ని రకాలుగా ఉంటారు? వారి స్వభావాలను విశ్లేషించండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO. 30}

మీ గ్రామ/పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధి సేవలను అభినందిస్తూ అభినందనపత్రాన్ని తయారు చేయండి.

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**నానార్థాలు** {Q.NO.10}

1. వృద్ధిలోకి రావాలంటే బాగా చదవాలి. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి).
   అ) జలము, అమృతం ఆ) భూమి, వెల
   ఇ) అభివృద్ధి, వడ్డి ఈ) ఆకాశం, శూన్యం

**మరికొన్ని నానార్థాలు**

1. నయం 2. కాడ 3. శరం

**1 మార్కు ప్రశ్నలు**

**సంధులు** {Q.NO.12,13,14}

1. ఆటలో గెలిచినవారు ఒకింత సంతోషంగా ఉన్నారు. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.)
   అ) ఒక + అంత ఆ) ఒకం + అంత ఇ) ఒ + అంత ఈ) ఒక + ఇంత
2. కింది పదాలలో 'త్రిక సంధి' కి చెందిన పదాన్ని గుర్తించండి
   అ) దేవాలయము ఆ) ఎవ్వాడు ఇ) దీవులుగొన్న ఈ) మృషయేని
3. నా పలుకులు మృషయేని నన్ను దండింపవచ్చు (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.)
   అ) రుగాగమ సంధి ఆ) యణాదేశ సంధి ఇ) ఉత్వ సంధి ఈ) యడాగమ సంధి

**మరికొన్ని సంధులు**

1. ఎవ్వాడు 2. గుణాతీతుడు 3. కన్నొకటి 4. ఎదఁగోరు
5. దీవులుగొన్న 6. తదంతరము 7. వాడువోలే

**సమాసాలు** {Q.NO.15, 16}

అ) విక్రముడు ఏడుదీవులుదాటి వెళ్ళాడు. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి)
   అ) ఏడైన దీవులు ఆ) ఏడు వలన దీవులు
   ఇ) ఏడు సంఖ్య గల దీవులు ఈ) ఏడు అనెడి దీవులు

ఆ) గుమ్మడికాయ రుచికరము. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)
   అ) ద్వంద్వ సమాసం ఆ) సంభావన పూర్వపద కర్మధారయ సమాసం
   ఇ) ద్విగు సమాసం ఈ) అవ్యయీభావ సమాసం

**మరికొన్ని సమాసాలు**

1. హితాహితులు 2. అర్థధర్మాలు 3. అలోభము 4. చతురవృత్తి
5. కలనినక్క 6. పెఱకన్ను 7. దేశవైశాల్యం 8. దుష్టప్రవర్తనుడు

# 10. కన్యాశుల్కం

LEVEL-1 : RISING STAR

## 8 మార్కుల ప్రశ్నలు

**II. సున్నితత్వం**

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q.NO 27}

ఆధునిక విద్య వలన కలిగే ప్రయోజనాలను విపులీకరించండి?

**III. సృజనాత్మకత**

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q.NO 30}

మీ ఊరిలో జరిగే నాటక ప్రదర్శనకు ప్రేక్షకులకు ఆహ్వానం పలుకుతూ కరపత్రాన్ని తయారు చేయండి.

## 4 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q.NO.5}

నాటకం – ప్రక్రియను వివరించండి.

## 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**అర్థాలు {Q.NO.7}**

1. పూష్టం వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదించాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)

   అ) వెలుగు ఆ)చీకటి ఇ)వెన్నెల ఈ)జ్వరం

2. బ్రిటీషు పాలనలో భూమి శిస్తు కట్టలేక రైతులు ఇబ్బందులు పడ్డారు.

   అ) పన్ను ఆ) బాకీ ఇ) రాబడి ఈ) ఏలుబడి

**మరికొన్ని అర్థాలు**

1. తర్జుమా 2. ఖాయిలా 3. గొట్టికాయలు

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. కష్టపడేవారికి తగిన వేతనం ఇవ్వాలి. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)

   అ) నేల, భూమి ఆ) భృతి, జీతం ఇ) సమూహం, మంద ఈ) నెయ్యి, ఘృతము

2. రాజుల సొమ్ము రాళ్లపాలు (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)

   అ) ధనం, రాజ్యం ఆ) కత్తి, డాలు ఇ) ధనం, ద్రవ్యం ఈ) ద్రవ్యం, ద్రవం

**ప్రకృతి - వికృతులు {Q.NO.9}**

1. నీరము సకల జీవకోటికి ఆధారం. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి)

   అ) నరము ఆ) నీరు ఇ) వారు ఈ) వారి

2. సూర్య దర్శనంతో పనులు మొదలు. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి).

   అ) ద్రవ్యం ఆ) దారి ఇ) దరిసెనము ఈ) ధర్మము

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. పురము – ప్రోలు 2. ఛాత్రుడు – చట్టు 3. పద్యం – పద్దెం

**నానార్థాలు {Q.NO.10}**

అ) తల్లిని మించిన దైవంలేదు. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

అ) మాత, పెద్ద ఆ) అమ్మ, తాత ఇ) అమ్మమ్మ, చెల్లెలు ఈ) పెద్దమ్మ, అక్క

ఆ) సంతోషంగా బతకాలంటే బాగాచదవాలి. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

అ) ఆనందం, తృప్తి ఆ) భూమి, వెల ఇ) ధైర్యం, ఆశ ఈ) ఆకాశం, శూన్యం

**మరికొన్ని నానార్థాలు**

1. పెద్ద 2. అధికారం 3. అర్థం

**III. సృజనాత్మకత**

**జాతీయాలు** {Q.NO 32}

అమ్మా నాకోసం కళ్ళుకాయలుకాచేలా ఎదురుచూసింది. (వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి)

**మరికొన్ని జాతీయాలు**

1. చెవికోసుకొను 2. కడుపులో పెట్టుకొను 3. చర్మం చెప్పులు కుట్టించు

**1 మార్కు ప్రశ్నలు**

**వ్యతిరేకార్థక వాక్యం వ్రాయండి.** {Q.NO 18}

1. ఆ కప్పు ఖాళీగా ఉంది.
2. వానలు ఎక్కువగా పడ్డాయి.
3. ఆ చిత్రాన్ని చూసి అందరూ మెచ్చుకున్నారు.
4. నాటక ప్రదర్శన జరిగింది.
5. ఆలోచింపచేసే పత్రియ నాటకం అని భావించారు.

**LEVEL-2 : SHINING STAR**

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 27}

కన్యాశుల్కం పాఠ్యభాగం ద్వారా కవి చెప్పదలచుకున్న అభిప్రాయం ఏమిటో రాయండి?

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 30}

కన్యాశుల్కం పాఠాన్ని సొంతమాటలలో కథగా మార్చి రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**కింది ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 5}

కన్యాశుల్కం పాఠ్యభాగ నేపథ్యము వివరించండి.

**2 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**అలంకారం గుర్తించి, లక్షణం రాయండి.** {Q.NO 28}

ఈ వెన్నెల పాలవెల్లియో అన్నట్లున్నది.

**మరికొన్ని అలంకారాలు**

1. ఆకాశం కాటుకను వర్షిస్తున్నట్లుంది.
2. ఆ ఏనుగు నడుస్తున్న కొండా అన్నట్లుంది.

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంధులు {Q.NO.12,13,14}**

1. మీరు ఈ పని చేసి పెడతానంటే నాకు ఏ అభ్యంతరం లేదు. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి).

   అ) అభ్య + అంతరము ఆ) ఆభ్యం + తరము

   ఇ) అభి + అంతరము ఈ) అభితర + ము

2. కింది పదాలలో 'పుంప్వాదేశ సంధికి'కి చెందిన పదాన్ని గుర్తించండి.

   అ) రవ్వంత ఆ) నీలపుకండ్లు ఇ) ముఖ్యమైన ఈ) అత్తటి

3. సావకాశం గా మంచి విషయాలు తెలుసుకోవాలి. (గీత గీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి).

   అ) యణాదేశసంధి ఆ) అత్వ సంధి ఇ) సవర్ణ దీర్ఘ సంధి ఈ) ఉత్వ సంధి

**మరికొన్ని సంధులు**

1. కళ్ళెదుట 2. ఆదరపుమాట 3. నీలపుకండ్లు 4. మధురపుకావ్యము
5. అపృచ్ఛపుమాటలు 6. విరసపుమాట 7. ఉన్నతపుగొడుగు 8. కోమలపుజ్ఞానము
9. సరసపుమాట

**సమాసాలు {Q.NO.15, 16}**

1. నూరురూపాయలు వెలగల పుస్తకము కొన్నాను. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి) .

   అ) నూరైన రూపాయలు ఆ) నూరు అను రూపాయలు

   ఇ) నూరు సంఖ్య గల రూపాయలు ఈ) నూరు కొరకు రూపాయలు

2. లక్షాధికారి అయినా అన్నమే తినాలి. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)

   అ) ద్వంద్వ సమాసం ఆ) షష్ఠీ తత్పురుష సమాసం

   ఇ) ద్విగు సమాసం ఈ) అవ్యయీభావ సమాసం

**మరికొన్ని సమాసాలు**

1. దొడ్డప్రభువు 2. కలిమిలేములు

# 11. యుద్ధ విజేత

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 26}

యుద్ధాలను నివారించడానికి, శాంతిని నెలకొల్పడానికి ఏం చేయాలి?

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO. 30}

యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO.4}

యుద్ధ విజేత పాఠ్యభాగ కవిని గురించి వివరించండి

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**అర్థాలు** {Q.NO.7}

1. పంటలకు మంచి ధర రావడంతో రైతన్నల మోముపై దరహాసం వెల్లివిరిసింది. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి)

   అ) అసూయ ఆ) దుఃఖము ఇ) చిరునవ్వు ఈ) ఊరట

2. నేరము చేసిన వారికి శిక్ష తథ్యం. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి.

   అ) అవసరం ఆ) కావాలి ఇ) వేయాలి ఈ) తప్పదు

**మరికొన్ని అర్థాలు**

1. వ్యూహం 2. త్యజించు

**పర్యాయపదాలు** {Q.NO.8}

1. జయం కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నిస్తారు. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించ0డి)

   అ) గెలుపు, విజయం ఆ) పేరు, గౌరవం ఇ) సాధ్యం, ఔన్నత్యం ఈ) కృషి, పట్టుదల

2. సమరంలో ఒక్కరే విజేతగా నిలుస్తారు. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించ0డి)

   అ) యుద్ధం, శాంతి ఆ) సంధి, యుద్ధం

   ఇ) శాంతి, అశాంతి ఈ) యుద్ధం, సంగ్రామం

**ప్రకృతి - వికృతులు {Q.NO.9}**

1. పరోపకారం చేయడం వలన పున్నెం లభిస్తుంది (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)

అ) పాపం ఆ) ఉపకారం ఇ) పుణ్యం ఈ) పున్నామం

2. గర్వము జీవితాన్ని నాశనం చేస్తుంది. (గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)

అ) గౌరవము ఆ) గారవము ఇ) గరువము ఈ) పున్నామం

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. ప్రకృతి 2. భోగము 3. పుణ్యం

## II. సున్నితత్వం

**అలంకారాలు** **{Q.NO.28}**

1. అతడు తాడిచెట్టంత పొడవున్నాడు. **(వాక్యాలలోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి)**

2. సముద్రపుటలలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

3. పి.టి.ఉష గాలి కంటే వేగంగా పరుగెత్తింది.

4. మలయగిరి నుండి వచ్చే గాలి గాలి

5. అమ్మ చూపించే ప్రేమ ప్రేమ

**1 మార్కు ప్రశ్నలు**

**సంధులు {Q.NO.12,13,14}**

1. శాశ్వత విజయాలకు ఎన్నో సంవత్సరాలు కృషి అవసరం. (గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి).

అ) సంవత్స + రాలు ఆ) సంవత్స + ఆలు

ఇ) సంవత్సరము + లు ఈ) సం + వత్సరాలు

2. కింది పదాలలో 'సవర్ణదీర్ఘ సంధి' కి చెందిన పదాన్ని గుర్తించి రాయండి

అ) చరాచర ఆ) కొమ్ములెగరేసిన ఇ) యుద్ధోన్మాది ఈ) ఒక్కొక్క

3. యుద్ధోన్మాదము ఎప్పుడూ ప్రమాదకరమే. (గీత గీసిన పదంలోని సంధిని గుర్తించ0డి)

అ) అత్వ సంధి ఆ) సవర్ణదీర్ఘ సంధి ఇ) యణాదేశ సంధి ఈ) గుణ సంధి

**మరికొన్ని సంధులు**

1. కొమ్ములెగరేసిన 2. చరాచర 3. గెలిచినంత 4. మానవాళి

1. ఒక్క + ఒక్క = 2. ఎందుకు + అవుతుంది = 3. అతను + ఎప్పటికి =

**సమాసాలు {Q.NO.15, 16}**

1. యుద్ధంలో విజయం సాధించాలంటే యుద్ధ వ్యూహం తప్పనిసరి (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి)

   అ) యుద్ధంలో వ్యూహం　　ఆ) యుద్ధం కొరకు వ్యూహం

   ఇ) యుద్ధము వలన వ్యూహం　　ఈ) యుద్ధం చేత వ్యూహం

2. ఎవరైనా అర్థబలమును చూసి గర్వపడకూడదు. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)

   అ) ద్వంద్వ సమాసము　　ఆ) తృతీయా తత్పురుష సమాసము

   ఇ) షష్ఠీ తత్పురుష సమాసము　　ఈ) అవ్యయీభావ సమాసము

**మరికొన్ని సమాసాలు**

1. శత్రురాజ్యం　　2. భార్యాభర్తలు　　3. చరాచరములు

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 26}

యుద్ధవిజేత పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి

**1 మార్కు ప్రశ్నలు**

**I. అవగాహన**

**నానార్థాలు {Q.NO.10}**

1. కాలం అమూల్యమైనది, వృధా చేయరాదు (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

   అ) సమయం, నలుపు　　ఆ) చావు, మరణం

   ఇ) సమయం, గడియారం　　ఈ) నలుపు, తెలుపు

2. మనిషికి ఒక మాట పశువుకు ఒక దెబ్బ (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

   అ) జింక, ఏనుగు　　ఆ) మృగం, సింహం

   ఇ) గొర్రె, ఆత్మ　　ఈ) జీవం, జంతువు

# 12. సూక్తిసుధ

## LEVEL-1 : RISING STAR

### 8 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** {Q.NO 2}

పరనింద పనికి రాదు. అంతమాత్రాన ఆత్మప్రశంస మంచిదని కాదు. మనలో ఎన్ని దోషాలున్నా ఇతరుల్ని దూషించడం మానవ సహజం. అది తప్పు. బుద్ధి స్థిరంగా ఉండడం అవసరం. నిమిష నిమిషానికి మతి చలించే తత్వం మంచిది కాదు. ఈ మంచిని పెంచుకుంటేనే మానవులకు సద్గతి కలుగుతుందని అన్నమాచార్యుల ప్రబోధం.

**ప్రశ్నలు**

అ) మానవులకు సహజంగా ఉండే లక్షణం ఏమిటి?

ఆ) ఎలాంటి తత్వం మంచిది కాదు?

ఇ) మానవులకు సద్గతి ఎలా కలుగుతుంది?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 27}

అన్నమయ్య సంఘ సంస్కరణాభిలాషను గురించి రాయండి

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 30}

మీ పాఠశాలలో జరిగే భాషోత్సవాలకు ప్రముఖ కవి వచ్చారు తెలుగు కవుల గురించి తెలుసుకోవడానికి ప్రశ్నావళిని తయారు చేయండి

### 2 మార్కుల ప్రశ్నలు

**I. అవగాహన**

**అర్థాలు** {Q.NO.7}

1. మానవులకు ధనంపై <u>అపేక్ష</u> మంచిది కాదు. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి)

   అ) ఆప్యాయత ఆ) నిరాపేక్ష ఇ) కోరిక ఈ) అనుభూతి

2. తెలుగు కవులలో నన్నయ ఆద్యుడు. (గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి)

అ) చివరి వాడు ఆ) మొదటి వాడు ఇ) మధ్య వాడు ఈ) లేనివాడు

**మరికొన్ని అర్థాలు**

1. సద్గతి 2. ఘనత 3. ఆరడి

**పర్యాయపదాలు {Q.NO.8}**

1. భక్తుని కోరికలు భగవంతుడే తీర్చాలి. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)

అ) సంపదలు, ఆస్తి ఆ) వాంఛ, ఈప్సితం

ఇ) ఆశ, కోపం ఈ) బెంగ, ఫలితము

2. ప్రయత్నం చేస్తే ఫలితం రాదనే చింత ఉండదు. (గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)

అ) ఆలోచన, అవసరం ఆ) ఫలం, విజయం

ఇ) దిగులు, బెంగ ఈ) ఫలం, బెంగ

**మరికొన్ని పర్యాయపదాలు**

1. ప్రాణం 2.ఒరులు 3.మేను 4.స్వర్గం

**ప్రకృతి - వికృతులు {Q.NO.9}**

1. సంపదలు తిరముగా ఉండవు. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)

అ) తీరము ఆ) స్థావరము ఇ) స్థిరము ఈ) తురగము

2. మనిషికి ధనము కంటే గుణము ప్రధానం. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)

అ) గొనము ఆ) స్వభావం ఇ) ప్రవర్తన ఈ) గున్నము

**మరికొన్ని ప్రకృతి - వికృతులు**

1. భక్తి, 2. ప్రాణం 3.భాష 4. నిజం

**II. సున్నితత్వం**

**క్రింది పద్యంలోని అలంకారాలను గుర్తించి, పేరు రాయండి.** {Q.NO 28}

**1. మన వేటికి నూతనమా!**

**తన మానినిఁ బ్రేమ? తనకు దక్కితిననుమా**

**ననుమానక దయ దనరం**

**దనరంతలు మాని నరసధవు రమ్మనవే.**

## 1 మార్కుల ప్రశ్నలు

### I. అవగాహన

### సంధులు {Q.NO.12,13,14}

1. పరమాత్ముడు సర్వాంతర్యామి. (గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.)

   అ) పరమ + ఆత్ముడు   ఆ) పరమాత్మ + డు

   ఇ) పర + ఆత్ముడు   ఈ) పర + ఇతడు

2. కింది పదాలలో 'ద్విరుక్తటకారదేశ సంధి' కి చెందిన పదాన్ని గుర్తించండి

   అ) జగజ్జనని   ఆ) నట్టనడుమ   ఇ) దీపముండగ   ఈ) సంకీర్తనాచార్యుడు

3. సజ్జనులు ఎప్పుడూ పరోపకారం చేస్తారు (గీత గీసిన పదం ఏ సంధో గుర్తించండి)

   అ) అనునాసిక సంది   ఆ) యణాదేశ సంధి   ఇ) శ్చుత్వ సంధి   ఈ) గుణ సంధి

### మరికొన్ని సంధులు

1. సంకీర్తనాచార్యుడు 2. వైరాగ్యపు పద్ధతి 3. నట్టనడుమ 4. తపశ్శక్తి

1. పరధన + అపేక్ష 2. దోషాలు + ఉన్న 3. సత్ + గతి 4. మహా + ఆత్ముడు

### సమాసాలు {Q.NO.15, 16}

1. అవివేకి తో స్నేహం తెలివైన శత్రువు కంటే ప్రమాదం (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం రాయండి)

   అ) వివేకం కలవాడు   ఆ) వివేకం కావాలనేవాడు

   ఇ) వివేకం లేనివాడు   ఈ) వివేకంతో ఉన్నవాడు

2. పరుల సొమ్ము పాము వంటిది (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించడి)

   అ) ద్వంద్వ సమాసము   ఆ) తృతీయా తత్పురుష సమాసము

   ఇ) షష్ఠీ తత్పురుష సమాసము   ఈ) అవ్యయీభావ సమాసము

### మరికొన్ని సమాసాలు

1. మధురభక్తి 2. అసహ్యం 3. మధురమంజులం 4. సరసవర్తనం 5. మానవ ప్రయత్నం

6. శక్తి సామర్థ్యాలు 7. ఉత్తమ లక్షణం 8. పరధనాపేక్ష

## LEVEL-2 : SHINING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** {Q.NO 2}

పరధనాపేక్ష పనికిరాదు అన్నారు అన్నమయ్య. ఈనాటి సమాజంలో ఎందరినో చూస్తున్నాము. సులభ ధనం కావాలి. కష్టం లేకుండా ధనం సంక్రమించాలి. ప్రాణోపాయముంటే ఉండవచ్చుగాక, అయినా కొందరు దోపిడీ మూలంగా సంపాదిస్తున్నారు. ఇది మంచిది కాదు. నిందారోపాలు కాకుండా జీవించడం ఉత్తమ లక్షణం. కానీ ఒక్కోసారి మన తప్పిదం లేకున్నా నిందలూ, అపనిందాలూ వస్తూంటాయి. అలాంటి వాటికి పోట్లాడకుండా బతకడం ముఖ్యం. ఇది కష్టసాధ్యమే కావచ్చు గాక, కానీ అలవరచుకోవడం అవసరం.

**ప్రశ్నలు :**

అ) పరధనాపేక్ష పనికిరాదు అన్నది ఎవరు ?

ఆ) ఏ విధంగా జీవించడం ఉత్తమ లక్షణం ?

ఇ) ప్రాణోపాయం ఎప్పుడు ఉండవచ్చు ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**II. సున్నితత్వం**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** {Q.NO 27}

పరనింద, పర ధనాపేక్ష సేవ కులమతాలు ఆత్మ పరిశీలన గురించి వ్యాఖ్యానించండి

**III. సృజనాత్మకత**

కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. {Q.NO 30}

అన్నమయ్య ఆరాధనోత్సవాలను గురించి తెలుపుతూ గోడ పత్రిక తయారు చేయండి

**2 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**నానార్థాలు {Q.NO.10}**

1. ఎవరూ కూడా మతి హీనమైన పనులు చేయరాదు (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

   అ) చైతన్యం, సంఘం  ఆ) స్వభావం, గుణము

   ఇ) తెలివి, బుది  ఈ) మనసు, మాట

2. దేవదానవులు <u>సుధ</u> కోసం యుద్ధం చేశారు. (గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)

   అ) పాలు, అమృతం  ఆ) నీరు, నారు

   ఇ) తేనె, విషం  ఈ) అమృతం, విషం

**మరికొన్ని నానార్థాలు**

1. కులం  2. గుణం

**II. సున్నితత్వం**

**క్రింది పద్యంలోని అలంకారాలను గుర్తించి, పేరు రాయండి.** {Q.NO 28}

సుదతీ నూతన మదనా
మదనానగ తురంగ పూర్ణ మణిమయ సదనా
సదనామయ గజరదనా
రదనాగేంద్ర నిభకీర్తి రసనరసింహా

# TELUGU - MINI ACTION PLAN-2026-27

## పదవ తరగతి - 01T/02T

## రామాయణం (ఉపవాచకం) 22మా

**LEVEL-1 : RISING STAR**

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంఘటనలు ఏ కాండకు చెందినవో గుర్తించి వాక్య రూపంలో రాయండి** {Q.No:03}

1. అ) ఒకనాటి అర్ధరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించారు.
   ఆ) రామకథ వాల్మీకి మనసులో నాటుకు పోయింది.
   ఇ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.
   ఈ) దండకారణ్యంలో మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామలక్ష్మణులు.
2. అ) రాముడు తనకు రాజ్యమైనా వనవాసమైనా సమానమేనని ప్రకటించాడు.
   ఆ) దగ్గరగా వస్తున్న మారుతిని చూసి రావణుడిగా అనుమానించింది సీత.
   ఇ) దుష్టురాలైన తాటకను వధించమని రాముడితో విశ్వామిత్రుడు అన్నాడు.
   ఈ) విభీషణుడు పల్లకీలో సీతాదేవిని శ్రీరాముడి దగ్గరకు చేర్చాడు.
3. అ) భరతుడు రాముని పాదుకలను తీసుకొని నందిగ్రామం చేరాడు.
   ఆ) విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల, అతిబల అనే మంత్రాలను ఉపదేశించాడు.
   ఇ) శ్రీరాముడు యుద్ధరంగంలో బ్రహ్మాస్త్రంతో రావణుని సంహరించాడు.
   ఈ) లంకను కాల్చిన హనుమంతుడు సముద్రంలో తోకను చల్లార్చుకున్నాడు.
4. అ) హనుమంతుడు తాను శ్రీరామదూతనని చెప్పుకొన్నాడు.
   ఆ) సుషేణుని చేతిలో విద్యున్మాలి మరణించాడు.
   ఇ) అయోధ్యలో ఎలా మసలుకోవాలో సీతకు తెలిపాడు.
   ఈ)వాలితో వైరమెందుకు వచ్చిందో తెలపమన్నాడు సుగ్రీవుణ్ణి.
5. అ) పంచవటికి ప్రయాణమయ్యారు సీతారామలక్ష్మణులు.
   ఆ) దశరథునికి మాటరావడం లేదు కన్నీళ్ళు తప్ప.
   ఇ ) మాయావి ఒక పెద్ద భూగృహంలోకి వెళ్ళాడు.
   ఈ ) దశరథుడు సపరివారంగా అయోధ్యకు చేరుకున్నాడు.

## ఉపవాచక వ్యాస ప్రశ్నలు

**8 మార్కుల ప్రశ్నలు** (Q.No:31)

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. రామాయణ ప్రాశస్త్యాన్ని గురించి రాయండి.
2. సీతారామ కళ్యాణాన్ని రాయండి.

3. రామాయణం ఆధారంగా విశ్వామిత్రుడు ఉత్తమ గురువు అని నిరూపించండి?
4. శ్రీరాముడు వనవాసానికి వెళ్ళడానికి గల కారణమేమిటి?
5. సీతాపహరణం గురించి రాయండి.
6. శ్రీరామసుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది?
7. సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

## పాత్ర స్వభావాలు

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన** **Q.No:06**

కింది ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.

| | | | |
|---|---|---|---|
| 1. విశ్వామిత్రుడు | 2. మారీచుడు | 3. హనుమంతుడు | 4. మంథర |
| 5. కైక | 6. భరతుడు | 7. సుగ్రీవుడు | 8. వాలి |

## LEVEL-1 : RISING STAR

**8 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన**

**సంఘటన లు ఏ కాండకు చెందినవో గుర్తించి వాక్య రూపంలో రాయండి** **{Q.No:03}**

6. అ) జటాయువు రావణుని ఎదిరించాడు.
ఆ) ఒక్కరోజులో సీతాదేవిని తెచ్చి అప్పజెప్పేవాడినని వాలి పలికాడు.
ఇ) ఇంతలో ఒక వేటగాడు క్రూరబాణంతో మగపక్షిని నేలకూల్చాడు.
ఈ) పుష్పకవిమానంలో వెళుతూ ఆయా ప్రదేశాలన్నీ సీతకు చూపుతున్నాడు.
7. అ) మారీచుడి మాటలను రావణుడు పెడచెవిన పెట్టాడు.
ఆ) అంగదుని చేతిలో రావణుని కుమారుడు ఇంద్రజిత్తు ఓడిపోయాడు.
ఇ) ఒకనాటి అర్ధరాత్రి మాయాని కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.
ఈ) నిద్ర లేచిన రావణుడు అశోకవనం వైపు అడుగులు వేస్తున్నాడు.
8. అ) లంకేశుడు తన భవనంమీది నుంచే పరిస్థితిని గమనించాడు.
ఆ) హనుమంతుడు మొదలైన వానరులు అణువణువునా గాలిస్తున్నారు.
ఇ) జనకుడు సీతారాముల వివాహం జరపడానికి సంసిద్ధుడయ్యాడు.
ఈ) సాయంత్రానికి సీతారామలక్ష్మణులు భరద్వాజ ఆశ్రమానికి చేరారు.
9. అ) భరతుడు శ్రీరాముని పాదుకలకు పట్టాభిషేకం చేశాడు.
ఆ) విభీషణుడు శ్రీరాముడిని శరణాగతి పొందాడు.
ఇ) హనుమంతుడు అశోకవనంలో సీతను దర్శించాడు.
ఈ) శ్రీరామ సుగ్రీవులు అగ్ని సాక్షిగా మిత్రులయ్యారు.
10. అ) అంగరంగ వైభవంగా శ్రీరామపట్టాభిషేక మహోత్సవం జరిగింది.
ఆ) దారిలో అందరూ మధువనంలోకి వెళ్ళారు.
ఇ) శ్రీరాముణ్ణి చూడాలనివుంది వెంటనే తీసుకురమ్మన్నాడు దశరథుడు.
ఈ) ధనుర్బాణాలు ధరించిన వాళ్ళెవరో మారువేషంలో వెళ్ళి కనుక్కోమన్నాడు సుగ్రీవుడు.

## ఉపవాచక వ్యాస ప్రశ్నలు

**8 మార్కుల ప్రశ్నలు** **(Q.No:31)**

**III. సృజనాత్మకత**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

8. లంకాదహనం వర్ణించండి.
9. సేతువు నిర్మాణం గురించి రాయండి.
10. రామరావణ యుద్ధాన్ని గురించి రాయండి.
11. రామాయణం ఆధారంగా శ్రీరాముని ఉత్తమ వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.
12. రామాయణంలోని మానవ సంబంధాల గురించి రాయండి.

## పాత్ర స్వభావాలు

**4 మార్కుల ప్రశ్నలు**

**I. అవగాహన** **Q.No:06**

**కింది ప్రశ్నలకు 4 నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

9. సీత
10. ఇంద్రజిత్తు
11. రావణుడు
12. దశరథుడు
13. లక్ష్మణుడు
14. రాముడు
15. త్రిజట

## జాతీయాల వివరణ

**2 మార్కుల ప్రశ్నలు** **(Q.No:33)**

**III. సృజనాత్మకత**

1. చెవిటివాని చెవిలో శంఖం ఊదినట్లు జాతీయానికిఅర్థం / సందర్భం ను వివరించ0డి?
2. చెవినిల్లు కట్టుకొని పోరు
3. గతజల సేతుబంధనం
4. అగస్త్య భ్రాత
5. సుగ్రీవాజ్ఞ
6. శ్రీరామరక్ష
7. కబంధహస్తాలు
8. భగీరథ ప్రయత్నం
9. బూడిదలో పోసిన పన్నీరు
10. గుండెల్లో రాయిపడటం
11. అగ్నికి ఆజ్యం పోయడం
12. పిడుగుపాటు

# SLIP TESTS

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 1 (13-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(8 X 1=8 మా )**

1. దేవతలు అమృతం సేవించడం వల్ల <u>అమరులు</u> అయ్యారు. **(గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)**

   అ) నిఘంటువు ఆ) మరణంలేనివారు ఇ) అలంకరణం ఈ) నాటకము ( )

2. <u>పుత్రుడు</u> యొక్క అభివృద్ధిని తండ్రి కోరుకుంటాడు. **(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)**

   అ) జనని, తల్లి ఆ) కుమారుడు, సుతుడు ఇ) మనుమడు, కూతురు ఈ) భార్య, దార ( )

3. కష్ట సమయాల్లో హృదయాన్ని <u>దృఢం</u> గా వుంచుకోవాలి. **(గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి)**

   అ) ఎద ఆ) దిటవు ఇ) కస్తి ఈ) గట్టిగా ( )

4. <u>అర్థములు</u> నిత్యము కావు **(గీత గీసిన పదానికి సరైన నానార్థం గుర్తించండి)**

   అ) సంపద, మాట ఆ) ధనం, కోట ఇ) సంపద, శబ్దార్థం ఈ) శబ్దార్థం, శతాబ్దం( )

5. <u>నిజంబగు</u> ధర్మం కలదు **(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)**

   అ) నిజం+బాగు ఆ) నిజ+యగు ఇ) నిజము+అగు ఈ)నిజంబు+అగు ( )

6. కింది పదాలలో త్రిక సంధికి చెందిన పదాన్ని గుర్తించండి. ( )

   అ) నిజంబగు ఆ) అత్యున్నత ఇ) ఇక్కన్య ఈ) రామయ్య

7. అందరూ <u>ధర్మపథంలో</u> నడవాలి . **(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)**

   అ) ద్వంద్వ సమాసం ఆ) షష్ఠీ తత్పురుష సమాసం

   ఇ) రూపక సమాసం ఈ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం ( )

8. ధర్మవ్యాధుడు కౌశికునితో యిట్లనియె. **(ఈ వాక్యానికి ఆధునిక వచనాన్ని రాయండి)**

**కింది ప్రశ్నలకు 4నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(4 మా )**

9. ప్రత్యక్ష దైవాలు కవి గురించి రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

10. ప్రత్యక్ష దైవాలు పాఠం సారాంశాన్ని మీ సొంత మాటల్లో రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 1 (13-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(8 X 1=6 మా )**

1. ఢిల్లీ నగరంలో హర్మ్యాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. **(గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని రాయండి)**

   అ) కొండ ఆ) దండ ఇ) భవనాలు ఈ) సముద్రాలు ( )

2. ఆమె చక్షువులు తుమ్మెదలు వలె ఉన్నాయి. **(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు రాయండి)**

   అ) చెవి, కాలు ఆ) కళ్ళు, నేత్రాలు ( )

   ఇ) కాళ్ళు, చేతులు ఈ) ముఖము, వదనము

3. రాముడు సూర్యవంశం లో జన్మించాడు. **(గీత గీసిన పదానికి సరైన నానార్థం రాయండి)** ( )

   అ) కులము, వెదురు ఆ) కులము, అన్వయము ఇ) వెదురు, కర్ర ఈ) గుణము, కులము

4. మా ఊరు గుడిలో ప్రజల క్షేమం కోసం యజ్ఞం చేశారు. **(గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)**

   అ) జన్నము ఆ) యగనము ఇ) విఘ్నము ఈ) జగము

5. అప్పతివ్రత మహాసాధ్వి. **(గీత గీసిన పదం ఏ సంధికి చెందిందో రాయండి)**

   అ) ఆకార సంధి ఆ) సవర్ణదీర్ఘ సంధి ఇ) త్రిక సంధి ఈ) ఉకార సంధి

6. ఈ వసుధలో అనేక జీవరాసులు ఉన్నాయి . **(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి)**

   అ) సమస్తమును ధరించునది. ఆ) జీవులకు నిలయమైనది.

   ఇ) బంగారమును గర్భంనందు కలిగినది. ఈ) చలనం కలిగినది

**(ఈ పద్య పాదానికి గణవిభజన చేసి ఏ ఛందస్సుకు చెందిందో రాయండి )** **(2 మా)**

7. ఎంతయు వృద్ధులై తమకు నీ వొకరుండవ తెప్పగాగ న

**కింది ప్రశ్నలకు 4నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(4 మా )**

8. ప్రత్యక్ష దైవాలు కవి గురించి రాయండి?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

9. ప్రత్యక్ష దైవాలు పాఠం ఆధారంగా ధర్మవ్యాధుని వ్యక్తిత్వాన్ని విశ్లేషించండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 2 (20-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

1. కథానిక ప్రక్రియ గురించి వివరించండి.

2. **కింది పరిచిత గద్యంలో చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా)**

ఒక రోజు మాటల మధ్యలో 'నా కొడుక్కి బాగాలేదమ్మా' అంది. 'నీకంత వయసొచ్చిన కొడుకున్నాడా ఎల్లమ్మా' అన్నాను. కొడుకంటే, కొడుకేనమ్మా. పద్దైదేండ్ల కిందట సంగతమ్మ ఇది. మా వూరు ఏటిపక్కన వుంది గదా!. ఆ ఏటి వరదలో ఎవరో బిడ్డ కొట్టుకొచ్చాడు. చేపల వేటకు పోయిన మావూరోళ్ళు ఆ బిడ్డను కాపాడి గట్టు మీద కూర్చో బెట్టారు. అక్కడ చాలామంది వున్నారు. ఈ బిడ్డను తమతో తీసుకుపోడానికి ఎవరు ముందుకు రాలేదు. అప్పుడు నేను కడుపుతో వున్నా! చూస్తా చూస్తా బిడ్డను ఎట్లా దిక్కులేని బిడ్డలా వదిలేసేదని ఇంటికెత్తికొస్తి. నా బిడ్డలతో సమానంగా పెంచితి. వానికి నేను పెట్టిన పేరు సాయిలు. నా బిడ్డలతో పాటు వాడిని కూడా పది వరకు సదివిస్తే చూస్తా, చూస్తా వుండగానే వాడు పెరిగి పెద్దోడయ్యె. ఇప్పుడు మా వూరిలో బస్సు కండక్టరు ఉద్యోగం చేస్తున్నాడమ్మా ! అంటూ ఒగరి మాటకు పోడు, ఒగరింటికి పోడు, వాడేందో వాడి పనేందో, అట్టాంటి బిడ్డను అనరాని మాటలంటే కోపం రాదా … అందుకే మా వొదిన నేమనలేక చేతికి దొరికిన కట్టెత్తుకొచ్చి చావగొట్టాను. వాడు సద్ది కూడా తినకుండు ఏడుస్తా పోయినాడు. అంటూ ఏడుస్తూ తన్ను తాను తిట్టుకుంటూ ఇంటిదోవ పట్టింది.

**ప్రశ్నలు**

అ) సాయిలును కాపాడి గట్టున కూర్చోబెట్టింది ఎవరు ?

ఆ) ఎల్లమ్మ సాయిలును ఎలా చదివించింది ?

ఇ) సాయిలు ఏం చేసేవాడు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

3. 'బతుకు గంప' పాఠ్యభాగ సారాంశాన్ని సంక్షిప్తంగా సొంతమాటల్లో రాయండి?

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 2 (20-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

1. కథానిక ప్రక్రియ గురించి వివరించండి?

**కింది పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా)**

2. "ఏమీ లేదమ్మా. డబ్బుదేముంది ? ఒక గంటసేపు గంప నెత్తిన పెట్టుకొని రెండువీధులు తిరిగితే నా కూలి వచ్చేస్తాది. రోజుకో ఇరవైరూపాయలు మిగిలితే ఆ రోజు పండగే. అంత పప్పు అన్నం తింటాం. కానీ ఇలా వచ్చినపుడల్లా 'ఎల్లమ్మా' అని ఇంత ఆప్యాయంగా ఎవరు పిలుస్తారు. అట్లా పిలిస్తే నాకెంతో ఆనందంగా ఉంటుందమ్మా. ఎన్ని రోజులు నువ్వు తినే కూడు పెట్టింటావు. ఒక పూట నేనింట్లో పనిజేస్తే దానికి నువ్వు డబ్బులివ్వాలా? ఏదో అవసరం గనక చేస్తిని."అంది. ఎల్లమ్మ మాటలకి బిత్తరపోయాను. ఆ రోజు నుంచి ఎల్లమ్మ మా ఇంట్లో ఒక మనిషిగా కలిసిపోయింది.

**ప్రశ్నలు :**

అ) ఎల్లమ్మకు ఏరోజు పండగలా ఉంటుంది ?

ఆ) రచయిత్రి ఎవరిని ఆప్యాయంగా పిలిచేది ?

ఇ) ఎవరి ఇంట్లో ఎల్లమ్మ ఒక మనిషిగా కలిసిపోయింది ?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

3. ఎల్లమ్మకు రచయిత్రికి గల అనుబంధం గురించి రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 3 (27-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(6 X 1=6 మా )**

1. పండితుని ఖ్యాతి ప్రపంచమంతటా విస్తరిస్తుంది. **(గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)**

   అ) ఊరు ఆ) పాండిత్యం ఇ) కీర్తి ఈ) వైఖరి ( )

2. గగన తలంలో పక్షి విహరిస్తుంది. **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**

   అ) ఖగం, పులుగు ఆ) విమానం, రోదసినౌక ఇ) గబ్బిలం, జతుక ఈ) పక్షము, రెక్క ( )

3. మంచి చదువే అసలైన శ్రీ. **(గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)**

   అ) సరస్వతి, లక్ష్మి ఆ) లక్ష్మి, సాలీడు ఇ) సాలీడు, పురుగు ఈ) విషము, అమృతం ( )

4. నిత్యము అభ్యాసం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. **(గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి)**

   అ) నిత్తెము. ఆ)నిదానము ఇ)నిచ్చలు ఈ) నిత్యము ( )

5. వేంకటేశ భక్తికి అన్నమయ్య జీవితం నిదర్శనం. **(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)**

   అ) వేంకట + టేశ ఆ) వేంకట + ఏశ. ఇ) వేంకట + ఈశ. ఈ) వేంకట్ + ఏశ ( )

6. ప్రతిదినము క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి. **(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)**

   అ) షష్ఠి తత్పురుష పురుష సమాసం. ఆ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం

   ఇ) అవ్యయీ భావ సమాసం ఈ) రూపక సమాసం

7. అక్షరజ్ఞానం లేని నిరక్షర కుక్షి ఈ క్షితిలో ప్రత్యక్షంగా కష్టముల పాలగును.

   **(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి, లక్షణం రాయండి)** **(2 మా)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

8. దశరథుడు పాత్ర స్వభావాన్ని వివరించండి? (లేదా)

   విశ్వామిత్రుడు పాత్ర స్వభావాన్ని వివరించండి?

9. **పద్యానికి ప్రతిపదార్థం రాయండి.** **(8 మా )**

   పలుచని నీచమానవుడు పాటిఁ దలంపక నిష్ఠురోక్తులం
   బలుకుచునుండ్నఁగాని మతిభాసుర్నుఁడైన గుణ ప్రపూర్ణ్ణ డ
   ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ ద్రుఁ
   దొలఁకుచు నుండ్నఁగాని మఱి దొల్కునె నిండుఘటంబు భాస్కరా!

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 3 (27-07-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**పద్యానికి ప్రతిపదార్థాన్ని రాయండి.** **(4 X 2 = 8)**

పలుచని నీచమానవ్వుఁడు పాటిఁ దలంపక నిష్ఠురోక్తులం
బలుకుచునుండ్నఁగాని మతిభాసుర్నుఁడైన గుణ ప్రపూర్ణ్ణ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండ ధ్దఁ
దొలఁకుచు నుండుఁగాని మతి దొల్కునె నిండుఘటంబు భాస్కరా!

2. పెరుగుని ఎంత చిలికినా వెన్నెనే ఇస్తుంది. అలాగే మంచివారిని ఎంత బాధించినా మంచే చేస్తారు

**(ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి,లక్షణం రాయండి)** **(2 మా)**

3. నీతి ప్రౌఢ విహారులైన'నిపుణుల్ నిందింపనీ మెచ్చనీ

**(పై పద్యపాదానికి గురు - లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి)** **(2 మా)**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

4. వ్యక్తుల నిత్య జీవితంలో నైతిక విలువలు అవసరం తెల్పండి.? ( లేదా)

రామాయణ ప్రాశస్త్యాన్ని/వైశిష్ట్యాన్ని గురించి రాయండి

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 4 (10-08-2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో రాయండి.** **(4 మా )**

1. వ్యాసం ప్రక్రియను వివరించండి?

2. **కింది పరిచిత పద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా )**

ప్రసంగం సరళ వ్యావహారిక భాషలో ఉండాలి. తమ పాండిత్య ప్రకర్ష చూపించడానికి పెద్దపెద్ద పదాలు వేసి శ్రోతల మెప్పును పొందాలనుకుంటారు కొందరు. కొన్ని సభల్లో అలాంటి భాషకు విలువ ఉండవచ్చును. కాని బహిరంగ సభల్లో మాట్లాడేటప్పుడు ఎంతటి పండితుడైనా సరళ వ్యావహారిక భాషనే ఉపయోగించాలి. శ్రోతలు మనం చెప్పేవి వినాలని వస్తారు కాని మన నుంచి భాష నేర్చుకోవడానికి సభలకు రారు.

**ప్రశ్నలు:**

అ) ప్రసంగం ఎలాంటి భాషలో ఉండాలి ?

ఆ) శ్రోతల మెప్పును ఎలా పొందాలనుకుంటారు ?

ఇ) బహిరంగ సభల్లో ఎలాంటి భాషను ఉపయోగించాలి?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి. ?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8మా)**

3. మంచివక్తగా ఎదగాలంటే ఏంచేయాలో ఉపన్యాసకళ పాఠం ఆధారం గా రాయండి?

(లేదా)

మీ పాఠశాల విద్యార్థికి వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయి బహుమతి వచ్చింది. అభినందిస్తూ అభినందన పత్రం రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 4 (10-08-2026)

**సమయం : 30 ని||** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(6X1=6మా )**

1. కఠిన పదాలకు <u>శబ్దకోశం</u>లో అర్థాలు ఉంటాయి. **(గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)**

   అ) నిఘంటువు ఆ) పుస్తకము ఇ) నవల ఈ)నాటకము

2. మనీష ఉన్నవాడిని <u>మనీషి</u> అంటారు. **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి )**

   అ) వ్యక్తి, శక్తి ఆ) ఉపన్యాసకుడు ,వంచకుడు

   ఇ) మాటకారి, ఉపన్యాసకుడు ఈ) గొప్పవాడు, బుద్ధిమంతుడు

3. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో మహోత్కృష్టమైనవి.

   **(గీత గీసిన పదానికి విడదీసిన రూపాన్ని గుర్తించండి)**

   అ) మహా + ఉత్కృష్ట ఆ) మహా + త్కృష్ట ఇ) మా + ఉత్కృష్ట ఈ) మహే + ఉత్కృష్ట

4. కింది పదాలలో 'ప్రాతాది సంధి'కి చెందిన పదాన్ని గుర్తించండి.

   అ) అయ్యయ్యో ఆ) ఇతరేతర ఇ) దేశైశ్వర్యము ఈ) లేమొగ్గ

5. అలవాటును అదుపులో పెట్టుకోండి. **(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి)**

6. ఆశ్చర్యార్థక వాక్యానికి ఉదాహరణను రాయండి

**ఈ క్రింది వాక్యంలో జాతీయాన్ని గుర్తించి రాయండి.** **(2మా)**

7. మా ఉపాధ్యాయులకు విద్యార్థుల తెలివికి నిరంతరం సానపట్టడమే పని.

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

8. మంథర పాత్ర స్వభావాన్ని గురించి రాయండి.

**కింది ఇచ్చిన ప్రశ్నకు ఎనిమిది లేదా పది వాక్యాల్లో సమాధానం రాయండి.**

9. మీ పాఠశాల విద్యార్థికి వక్తృత్వ పోటీలో జిల్లాస్థాయి బహుమతి వచ్చింది. అభినందిస్తూ అభినందన పత్రం రాయండి.

   (లేదా)

   శ్రీరాముడు వనవాసానికి వెళ్లడానికి గల కారణాలు రాయండి. **(8మా)**

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 5 (17-08.2026)

సమయం : 30 ని॥ గరిష్ఠ మార్కులు : 20

**LEVEL-1 : RISING STAR**

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (14 X 1=14 మా )

1. భారత దేశ ఖ్యాతి నలుదిశల వ్యాప్తిచెందింది. **(గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)**
అ) కీర్తి ఆ) ఊరు ఇ) ఆకాశం ఈ) కాంతి ( )
2. పండితుని ఖ్యాతి ప్రపంచమంతటా విస్తరిస్తుంది. **(గీత గీసిన పదానికి అర్థాన్ని గుర్తించండి)**
అ) అడవి ఆ) ఊరు ఇ) కీర్తి ఈ) నది ( )
3. ఆకాశంలో పక్షి ఎగురుతుంది. **(గీత గీసిన పదానికి సరైన పర్యాపదాలు గుర్తించండి.)** ( )
అ) పాము, ఫణి ఆ) ఖగము, పులుగు ఇ) ఏనుగు, గజము ఈ) నెమలి,కాకి
4. మంచి వస్త్రాలు ధరించి హుందాగా ఉండాలి. **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**
అ) బట్టలు, పుట్టలు ఆ) ప్యాంటు, చొక్కా ఇ) బట్టలు, అంబరములు ఈ) చర్మం, తోలు ( )
5. శ్రీ విష్ణువు భార్య. **(గీత గీసిన పదానికి సరైన నానార్థం గుర్తించండి)**
అ) నీరు, పంచదార ఆ) పాలు, నీరు ఇ) లక్ష్మీదేవి, సంపద ఈ) అర్థము,వంక ( )
6. నిత్యము అభ్యాసం చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. **(గీత గీసిన పదానికి వికృతిని గుర్తించండి)**
అ) నిత్తెము. ఆ)నిదానము ఇ) నిచ్చలు ఈ) నిత్యము ( )
7. హస్తి పై రాజు యుద్ధానికి వెళ్ళాడు. **(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థం రాయండి)**
అ) హస్తము (తొండము) కలది ఆ) కుటిలముగాపోవునది ( )
ఇ) స్వభావము చేతనే ఐశ్వర్యము కలవాడు ఈ) కాంతినికలుగుజేయువాడు
8. అప్పతివ్రత వ్యాసుని ఆధారంగా పిలిచింది. **(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)**
అ) అ + వ్రత ఆ) అ + పతివ్రత ఇ) పత్తి + వ్రత ఈ) అ + ప్రతివ్రత
9. ప్రతిదినము క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలి. **(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి)**
అ) షష్ఠీ తత్పురుష పురుష సమాసం. ఆ) విశేషణ పూర్వపద కర్మధారయ సమాసం
ఇ) అవ్యయీ భావ సమాసం ఈ) రూపక సమాసశీ
10. అందరూ ధర్మపథంలో నడవాలి. **(గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి)**
అ) ధర్మము కొరకు పథము ఆ) ధర్మము మరియు పథము
ఇ) ధర్మము వలన పథము ఈ) ధర్మము యొక్క పథము
11. అతడు కండక్టర్ ఉద్యోగం చేసాడు. **(కర్మణి వాక్యంగా రాయండి)**
12. గృహమునకు రమ్మని అతనిని తోడ్కొనిచనియె. **(ఆధునిక వాక్యం రాయండి)**
13. అందరు బడికి వెళ్ళండి. **(ఏ రకమయిన వాక్యమో రాయండి.)**
14. ప్రశ్నార్థకవాక్యానికి ఉదాహరణ రాయండి.
15. లక్ష భక్ష్యములు భక్షించే లక్ష్మయ్యకు ఒకభక్ష్యము లక్ష్యమా ? **(అలంకారం గుర్తించి పేరు లక్షణం రాయండి.)** 2.మా
16. తప్పు చేసిన అందరు నేలచూపులు చూస్తున్నారు. **(ఈ వాక్యంలో జాతీయం గుర్తించి రాయండి.)** 2.మా
17. పరీక్షలో చదివిన అంశాలు వచ్చాయని విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు
**(పై వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి)** 2 మా

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 5 (17-08.2026)

సమయం : 30 ని॥ గరిష్ఠ మార్కులు : 20

**LEVEL-2 : SHINING STAR**

కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి. (12 X 1=12 మా )

1. భారత దేశ ఖ్యాతి నలుదిశల వ్యాప్తిచెందింది. **(గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి.)**
   అ) కీర్తి ఆ) దేశం ఇ) రాష్ట్రం ఈ) కాంతి ( )
2. ఆకాశంలో పక్షి ఎగురుతుంది. **(గీత గీసిన పదానికి సరైన పర్యాయపదాలు గుర్తించండి.)**
   అ) పాము, ఫణి ఆ) ఖగము, పలుగు ఇ) ఏనుగు, గజము ఈ) నెమలి,కాకి ( )
3. శ్రీ విష్ణువు భార్య. **(గీత గీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి)**
   అ) సాలెపురుగు, సంపద ఆ) ఉడత, పాలు ( )
   ఇ) ఉడత,మిడత ఈ) లక్ష్మి, పార్వతి
4. హస్తి పై రాజు యుద్దానికి వెళ్ళాడు. **(గీత గీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)**
   అ) జూలు కలిగినది ఆ) భుజముతో పాకునది
   ఇ) తొండము కలిగినది ఈ) చాటుగా కూయునది
5. సరోవరంలో అంచ విహరిస్తుంది. **(గీత గీసిన పదానికి సరైన ప్రకృతి పదం గుర్తించండి)**
   అ) కంచ ఆ) హంస ఇ) అంచె ఈ) హింస ( )
6. మూర్ఖునకు దూరంగా ఉండాలి. **(గీత గీసిన పదానికి సరైన వికృతి పదం గుర్తించండి)**
   అ) మార్కు ఆ) పండితుడు ఇ) మొరకు ఈ) మొరాకో
7. అప్పతివ్రత వ్యాసుని ఆదరంగా పిలిచింది. **(గీత గీసిన పదానికి విడదీసిన రూపాన్ని గుర్తించండి)** ( )
   అ) అప్ప + పతివ్రత ఆ) అప్పతి + వ్రత ఇ) ఆ + పతివ్రత ఈ) ఆ + ప్పతివ్రత
8. దసరాకి పదిరోజులు సెలవులు. **(గీత గీసిన పదానికి సమాసం పేరును గుర్తించండి)** ( )
   అ) ద్వంద్వ సమాసం ఆ) అవ్యయీభావ సమాసం ఇ) ద్విగు సమాసం ఈ) రూపక సమాసం
9. అతడు కండక్టర్ ఉద్యోగం చేసాడు. **(కర్మణి వాక్యం రాయండి)**
10. గృహమునకు రమ్మని అతనిని తోడ్కొనిచనియె. **(ఆధునిక వాక్యం రాయండి)**
11. అందరూ బడికి వెళ్ళండి. **(ఏ రకమయిన సామాన్య వాక్యమో రాయండి.)**
12. ప్రశ్నార్థక వాక్యానికి ఉదాహరణ రాయండి
13. కింది పద్య పాదాలకు గురు - లఘువులు గుర్తించి, గణ విభజన చేసి ఏపద్య పాదమో రాయండి. 2 మా
    ఎంతయు వృద్ధులై తమకు నేవొకరుండవ తెప్పగాగ న (త్యంత)
14. తప్పు చేసిన అందరు నేలచూపులు చూస్తున్నారు **(ఈ వాక్యంలో జాతీయం గుర్తించి రాయండి).** 2 మా
15. సుగ్రీవాజ్ఞ - **జాతీయాన్ని ఏ అర్థంలో / సందర్భంలో వాడతారో రాయండి.** 2 మా
16. లక్ష భక్ష్యములు భక్షించే లక్ష్మయ్యకు ఒకభక్ష్యము లక్ష్యమా? **(అలంకారం గుర్తించి,లక్షణం రాయండి.)** 2 మా

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 6 (24-08.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(6 X 1=6 మా )**

1. పంటలు పండక <u>కాటకం</u> విలయ తాండవం చేస్తుంది. (గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి)

   అ) కాలం ఆ) అతి వృష్టి ఇ) అనావృష్టి ఈ) కీటకం ( )

2. సమస్త ప్రాణులకు <u>ఉదకం</u> ఎంతో అవసరం. **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**

   అ) నీరు, జలము ఆ) పాలు, వారి ఇ) అమృతము, పాలు ఈ) పాలు, జలము ( )

3. <u>రణం</u> కారణంగా ఎంతో మంది మరణించారు. **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**

   అ) ప్రాణం, ఆయువు ఆ) యుద్ధం, పోరు ఇ) బాంబులు, మిసైల్ ఈ) సైనికులు, వీరులు ( )

4. కబందుడు అనే <u>రక్కసుడు</u> రామలక్ష్మణుల మీదికి దూకాడు. **(గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)**

   అ) రాక్షసుడు ఆ) దేవతలు ఇ) మానవుడు ఈ) సైనికులు

5. నారదుడు <u>హరి</u> నామస్మరణ చేసేవాడు. **(గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి**

   అ) విష్ణువు, చక్రం ఆ) శివుడు ఇంద్రుడు ఇ) విష్ణువు, కోతి ఈ) విష్ణువు,శివుడు ( )

6. <u>జననీ జనకులు</u> సదా పూజనీయులు. **(గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)**

   అ) ద్వంద్వ సమాసం ఆ) రూపక సమాసం ఇ) బాహుబ్రీహి సమాసం ఈ) ద్విగు సమాసం ( )

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.**

7. యుద్ధంలో వీరులు వెన్నుచూపు చూడడం ఓటమికి సంకేతం . జాతీయాన్ని గుర్తించి రాయండి? 2 మా ,

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **4 మా**

8. జలియన్ వాలాబాగ్ పాఠ్యాంశ కవి గురించి రాయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **8 మా**

9. జలియన్ వాలాబాగ్ దురంతాన్ని సవివరంగా తెలపండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 6 (24-08.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(6 X 1=6 మా )**

1 తులువ లతో స్నేహం మంచిది కాదు (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)

అ) చెడ్డవాడు ఆ) మంచివాడు ఇ) మిత్రుడు ఈ) హితుడు ( )

2. ధరణి లో ఉదకం శాతం తగ్గింది. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి)

అ) పాలు, సుధ ఆ) పాలు, నీళ్ళు ఇ) నీరు ,జలం ఈ) భూమి, వసుధ ( )

3. గజేంద్రుని వలన మొసలికి కూడా మోక్షం వచ్చింది. (గీత గీసిన పదానికి సరైన నానార్థం గుర్తించండి)

అ) ముక్తి, భక్తి ఆ) దైవం, పుణ్యం ఇ) ముక్తి ,విడుదల ఈ) ముక్తి ,పుణ్యం ( )

4. కవటాకులు సంధి పదాన్ని విడదీసి గుర్తించండి.

అ) క + అవటాకులు ఆ) కవ + ఆకులు ఇ) కవట + ఆకులు ఈ) కపట + ఆకులు

5. హిమాలయాలు నీహారముతో కప్పబడి ఉంటాయి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)

అ) శరీరం తో కప్పబడునది ఆ) నీటిలో కరుగునది

ఇ) అగ్నిచే మిక్కిలి దహింపబడునది ఈ)వాయువులో కలిసిపోయేది

6. ఈ మానవ దేహపంజరంలో ఏడు చక్రాలు ఉన్నాయి. (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి)

అ) దేహం యొక్క పంజరం ఆ) దేహమనేడి పంజరం

ఇ) దేహం కొరకు పంజరం ఈ) దేహం నందు పంజరం

**ఈ పద్య పాదానికి గణవిభజన చేసి ఏ ఛందస్సుకు చెందిందో రాయండి** **(2 మా)**

7. “రౌలటు శాసనంబు సమరంబున గెల్చినదాని కంకుగా

**కింది ప్రశ్నలకు 4నుండి 5 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

8. జలియన్ వాలాబాగ్ కవి గురించి రాయండి. **(4 మా )**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

9. ఆంగ్లేయులు పాలనా కాలంలో భారతీయుల దుస్థితిని వివరించండి.

(లేదా)

సీతాపహరణము జరిగిన విధమెట్టిది?

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 7 (31.08.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

1. **కింది పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా)**

సాహిత్యానికి సంబంధించి కూడా నాలో బాల్యంలోనే బీజాలు పడ్డాయి. మిషనరీ స్కూల్లో ఆరో తరగతో ఏడో తరగతి చదువుకొంటున్న రోజులు. మా యింటి దగ్గరే వుండే ప్రకాశరావు, అప్పారావు అనే బాల్యమిత్రులు పిల్లల కోసం నెలనెలా ఒక చేతివ్రాత పత్రిక తీసుకువద్దాం అన్నారు. చందమామ, బాల, పాపాయి అనే పత్రికలు చదివి అందులోలాంటి రచనలు అటూయిటూ మార్చి కొత్తది తయారుచేసే పని ప్రకాశరావుదీ, నాదీ. అప్పారావు దస్తూరీ ముత్యాల కోవలాగ వుంటుంది. గనుక, వాటిని చందమామ పత్రికసైజు కాగితాల మీద అందంగా రాసే పని అతనిది. లోపల అక్కడక్కడ చిన్న చిన్న బొమ్మలు వేసి, అట్టమీద బొమ్మ రంగుల్లో వేసి పుస్తకంగా కుట్టి గోదావరి ఒడ్డున రామకృష్ణ మిషన్ వారి రీడింగ్ రూంలో పెట్టేవాళ్ళం.

**ప్రశ్నలు :**

అ) రచయితకు సాహిత్య బీజాలు ఎప్పుడు పడ్డాయి ?

ఆ) రచయిత బాల్యమిత్రులు ఎవరు ?

ఇ) ఏ పత్రికను చదివి రచనలు చేశామని రచయిత చెప్పారు ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

2. వ్యాసం ప్రక్రియ గురించి వివరించండి? (లేదా) కైక పాత్ర స్వభావం వివరించండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

3. వీర్రాజు గారికి ప్రేరణ కలిగించిన సన్నివేశాన్ని గురించి రాయండి. (లేదా)

మీరు చూసిన చిత్రకళా ప్రదర్శన గురించి పత్రికకు ఒక వ్యాసం రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 7 (31.08.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో రాయండి.** **(4 మా )**

1. వ్యాస ప్రక్రియ గురించి వివరించండి? (లేదా) మారీచుని పాత్ర స్వభావం గురించి రాయండి.

**కింది గద్యాన్ని చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా)**

2. ఇప్పటి నాకూ, నా బాల్యానికీ మధ్య నాలుగున్నర దశాబ్దాల దూరం వుంది. ఇన్నేళ్ళలో దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాలలో ఎన్నో మార్పులు వచ్చాయి. నాలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. ఎన్నెన్నో ప్రభావాలు నా మీద పడ్డాయి. కొత్త కొత్త అభిరుచులు ఏర్పడ్డాయి. కొత్తమిత్రులు ఏర్పడ్డారు. అయినా బాల్యమిత్రుల్ని నేను వదులుకోలేదు. వాళ్ళూ నన్ను వదిలేయలేదు. నా మట్టుకు నాకు బాల్యంలో పెనవేసుకున్న స్నేహాలే ఇప్పటికీ, ఏ మాత్రం సడలిపోకుండా అలాగే కొనసాగుతూ వస్తున్నాయనిపిస్తుంది. స్నేహం స్నేహం కోసమే చేయడం ఒక్క బాల్యంలోనే వుంటుందని నేను అనుకుంటూ వుంటాను.

**ప్రశ్నలు**

అ) నాలుగున్నర దశాబ్దాల్లో ఏయే రంగాలలో మార్పులు వచ్చాయి ?

ఆ) ఇప్పటికీ, ఏమాత్రం సడలిపోకుండా అలాగే కొనసాగుతున్న స్నేహాలు ఏవి ?

ఇ) స్నేహం స్నేహం కోసమే చేయడం ఎక్కడ ఉంటుంది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

3. మీరు చూసిన చిత్రకళా ప్రదర్శన గురించి పత్రికకు ఒక వ్యాసం రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 8 (07.09.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(4 X 1=4 మా )**

1. పికము పంచమ స్వరంలో పాట పాడింది. **(గీతగీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)**

అ) పిట్ట ఆ) కాకి ఇ) కోయిల ఈ) ఉడుత ( )

2. అ) రజని ధరణి అంతా కమ్ముకున్నది. **(గీతగీసిన పదానికి సరైన పర్యాయపదాలను గుర్తించండి)**

అ) రాత్రి, పగలు ఆ) చీకటి, వెలుగు ఇ) రాత్రి, రేయి ఈ) రేయి, పగలు ( )

3. కూచిపూడి నాట్యం ప్రసిద్ధ కళారూపం **(గీతగీసిన పదానికి సరైన వికృతి పదాన్ని గుర్తించండి)**

అ) నటన ఆ) రూపం ఇ) వ్యాఖ్యానం ఈ) నట్టువ

4. మతములన్ని ఒక్కటే **(గీతగీసిన పదాన్ని విడదీసి గుర్తించండి.)**

అ) మతము + అన్ని ఆ) మత + అన్ని ఇ) మతములు + అన్ని ఈ) మతాలు + న్ని

కింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి. ,

5. "ప్రకృతి సందేశం కవి గురించి రాయండి ? 4 మా

6. మారీచుడు పాత్ర స్వభావం వివరించడి? 4 మా

కింది ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి. 8 మా

7 . "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)

ప్రకృతిలో మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని వర్ణిస్తూ రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 8 (07.09.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(4 X 1=4 మా )**

1. పిల్లలు <u>ముకురం</u> ముందు నిలబడి ముస్తాబవుతున్నారు. **(గీత గీసిన పదానికి అర్థం గుర్తించండి )** (   )

   అ) అద్దం   ఆ) కోకిల   ఇ) అందం   ఈ) గుమ్మం

2. <u>రాజు</u> శాసనాలు చేస్తాడు. **(గీత గీసిన పదానికి వికృతి పదం రాయండి)** (   )

   అ) రాయుడు   ఆ) రేడు   ఇ) రివాజు   ఈ) రాట్

3. ప్రసిద్ధ దేవాలయాలు <u>అచలముల</u> మీద ఉన్నాయి. **(గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)** (   )

   అ) కొండ మీద మొలచునది   ఆ) చలనము లేనిది

   ఇ) చలనం కలది   ఈ) ఉన్నతమైన ఎత్తు కలది

4. పడ్వాది సంధి ఉదాహరణ గుర్తించండి.

   అ) కిందపడు   ఆ) తొందర పడు   ఇ) భయపడు   ఈ) తడబడు   (   )

**కింది ప్రశ్నకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.**

5. "ప్రకృతి సందేశం కవి గురించి రాయండి ? **4 మా**

6. మారీచుడు పాత్ర స్వభావం వివరించడి? **4 మా**

**కింది ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి.** **8 మా**

7. "ప్రకృతి సందేశం" పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)

   ప్రకృతిలో మీరు చూసిన అందమైన ప్రదేశాన్ని వర్ణిస్తూ రాయండి?

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 9 (21.09.2026)

సమయం : 30 ని॥ | గరిష్ఠ మార్కులు : 20

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

1. వాలి పాత్ర స్వభావం వివరించండి.

2. రామాయణంలోని సంఘటనలు ఏ కాండకు చెందినవో గుర్తించి రాయండి. **8 మా**

అ) మారీచుని మాటలను పెడచెవిన పెట్టాడు రావణుడు.

ఆ) దశరథుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీదగుగ్గిలమైనాడు.

ఇ) శ్రీరామ పట్టాభిషేకమహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకున్నది .

ఈ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

కింది ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి? **8 మా**

3. రామ సుగ్రీవులు మైత్రి ఎలా ఏర్పడింది ?

లేదా

సీతాపహారణం గురించి రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 9 (21.09.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

1. హనుమంతుడు పాత్ర స్వభావం వివరించండి.

2. రామాయణంలోని సంఘటనలు ఏ కాండకు చెందినవో గుర్తించి రాయండి. **8 మా**

అ) శ్రీరామ సుగ్రీవులు అగ్నిసాక్షిగా మిత్రులైనారు.

ఆ) దశరధుని మాటలకు విశ్వామిత్రుడు అగ్గిమీదగుగ్గిలమైనాడు.

ఇ) శ్రీరామ పట్టాభిషేకమహోత్సవం కోసం అయోధ్య తనను తాను అలంకరించుకున్నది.

ఈ) మారీచుని మాటలను పెడచెవిన పెట్టాడు రావణుడు.

**కింది ప్రశ్నలకు ఎనిమిది లేదా పది వాక్యాలలో జవాబులు రాయండి?** **8 మా**

3. శ్రీరామ సుగ్రీవులకు మైత్రి ఎలా ఏర్పడింది ?

లేదా

సీతాపహారణం గురించి రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 10 (28.09.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(4 X 1 = 4 మా )**

1. వెన్నెలరాకతో <u>అంధకారం</u> తొలిగిపోయింది. **(గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి)**

   అ) వెలుగు ఆ) చీకటి ఇ) వెన్నెల ఈ) కాంతి ( )

2. <u>కోరిక</u> లను అదుపులో ఉంచుకోవాలి. **(గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.)**

   అ) తీరిక, పోరు ఆ) కాంక్ష, వాంఛ ఇ) వాంఛ, వాసి ఈ) తృష్ణ, తీరిక ( )

3. <u>గారడివారు</u> రకరకాల విన్యాసాలు చేస్తారు. **(గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి).**

   అ) చక్కని ప్రదర్శన, రచన ఆ) భూమి, వెల ( )

   ఇ) పండు, ప్రయోజనం ఈ) ఆకాశం, శూన్యం

4. పర<u>తంత్రం</u> అంటే బానిసత్వమే **(గీత గీసిన పదానికి వికృతి పదాన్ని గుర్తించి రాయండి)**

   అ) వంతు ఆ) దాస్యం ఇ) తంతు ఈ) వింత ( )

**కింది పరిచిత గద్యం చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **(8 మా)**

5. విశ్వనాథంగారు గొప్ప మనస్తత్వ శాస్త్రవేత్త, జీవని వ్యక్తిత్వ వికాసానికి ఆయన చేస్తున్న ప్రయోగాలు, పాప పెంపకానికిచ్చే సూచనలు ఫలితంగా జీవనిలో మార్పులు రాసాగాయి. ఆ మార్పులు నాలో గొప్ప అనుభూతిని కల్గించాయి. సత్త్వంలేని జీవకణాల్లో కొద్దికొద్దిగా ఊపిరి రగిలి, నెమ్మదిగా నాలుగేళ్ళకు అడుగులు వేయడం నేర్చుకుంది జీవని. అదొక మహాపోరాటం. వెదురుబొంగు వేణువుగా కావడానికి పడిన శ్రమ. లేశమైనా వెలుగు సోకని అంధకారంలో పడుతూ చేస్తున్న ప్రయాణం.

**ప్రశ్నలు .**

అ) జీవని వ్యక్తిత్వ వికాసానికి ప్రయోగాలు చేస్తున్నదెవరు ?

ఆ) "ఆ మార్పులు నాలో గొప్ప అనుభూతిని కల్గించాయి" అని అన్నదెవరు ?

ఇ) జీవని ఎన్నేళ్ళకు అడుగులు వేయడం నేర్చుకుంది ?

ఈ) పై గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారు చేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **8 మా**

6. జీవని పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలను సొంతమాటలలో రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 10 (28.09.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(8 X 1=8 మా )**

1. కష్టాలలోనే ఆత్మస్థైర్యం అవసరం **(గీత గీసిన పదానికి సరైన అర్థం రాయండి).** ( )

అ) ధైర్యం ఆ) సైన్యం ఇ) క్రౌర్యం ఈ) రౌద్రం

2. సూర్యుడు పగటికి రాజు. **(గీత గీసిన పదానికి పర్యాయ పదాలు రాయండి).** ( )

అ) హరి, గిరి ఆ) రవి, భానుడు ఇ) చంద్రుడు, మిత్రుడు ఈ) శశి, ఇనుడు

3. హిమగిరి దృశ్యం నన్ను అబ్బుర పరిచింది. **(గీత గీసిన పదానికి ప్రకృతి పదం రాయండి).** ( )

అ) అచ్చెరువు ఆ) అద్భుతం ఇ) ఆశ్చర్యం ఈ) అంబరం

4. మృదుమధురంగా మట్లాడటం నేర్చుకోవాలి. (గీత గీసిన పదం ఏ సమాసమో గుర్తించండి). ( )

అ) విశేషణ ఉభయ పద కర్మధారయ సమాసం ఆ) విశేషణ ఉత్తర పద కర్మధారయ సమాసం

ఇ) ఉపమాన ఉభయ పద కర్మధారయ సమాసం ఈ) విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసం

5. కింది వాటిలో విసర్గ సంధి సంధి పదం గుర్తించండి. ( )

అ) ప్రత్యేకం ఆ) సుఖ దుఃఖాలు ఇ) పయోనిధి ఈ) సైనికురాలు

6. జీవని చిత్రాలెన్నో గీసింది. జీవని ప్రథమ బహుమతి పొందింది. **(సంశ్లిష్ట వాక్యంగా మార్చి రాయండి)**

7. వర్షాలు కురవక పంటలు పండలేదు. **(ఏ రకమైన వాక్యమో రాయండి)**

8. అనుమత్యర్థక వాక్యానికి ఉదాహరణ వాక్యం రాయండి)

**(అలంకారాన్ని గుర్తించి లక్షణం రాయండి)** **(2 మా)**

9. శత్రువును మిత్రుని విపత్తును జయింపుము రంజింపుము భంజింపుము.

**(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి).** **(2 మా)**

10. తరగతి గదిలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.**

11. జీవని పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలను సొంత మాటలలో రాయండి. **(2 మా)**

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 11 (26.10.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(4 X 1 = 4 మా )**

1. మన స్వప్నం సాకారం కావడానికి బాగా కృషిచేయాలి. (గీత గీసిన పదానికి సరైన అర్థాన్ని గుర్తించండి.)
   అ) గురువు ఆ) కల ఇ) ప్రణాళిక ఈ) అభిరుచి
2. క్షితిని పాలించువాడు రాజు. (గీత గీసిన పదానికి సరైన పర్యాయ పదాలు గుర్తించండి.
   అ) నేల, భూమి ఆ) ధరణి, మజ్జిగ ఇ) సమూహం, మంద ఈ) ఆజ్ఞ, శాస్త్రం
3. భారత దేశము శక్తి అందరికి తెలిసింది. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించండి.)
   అ) సత్తువ ఆ) సుత్తి ఇ) భువి ఈ) కవి
4. యుగంధరుడు గొప్ప మంత్రి. (గీత గీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం గుర్తించండి)
   అ) స్వభావం చేతనే ఐశ్వర్యం కలవాడు (శివుడు)
   ఆ) పురమునకుహితముచేయువాడు (బ్రాహ్మణుడు)
   ఇ) అన్నిటినీ తెలిసినవాడు (పండితుడు)
   ఈ) రహస్యమున కార్యాలోచనము కలవాడు (సచివుడు)

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా)**

5. రాజధర్మం కవి గురించి రాయండి.
6. హనుమంతుడు పాత్ర స్వభావం రాయండి **(4 మా)**
7. యామునాచార్యులు చెప్పిన రాజనీతి సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా ) **(8 మా)**
   సీతాన్వేషణ వృత్తాంతం రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 11 (26.10.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 మా )**

1. రాజధర్మం కవి గురించి రాయండి.

**కింది పద్యానికి ప్రతిపదార్థం రాయండి?** **(8 మా)**

ఎఱ్ఱఁగ నగున్ స్వశక్తి నవనీశుఁడు నాలుగుపాళ్ల మూడు పా
ళ్లెఱుఁగక మోచినట్టిపని కిష్టసుహృత్తతి దెల్పనొక్క పా
లెఱుఁగ నగు న్న యాధ్యమతి నిట్లు నిరాగ్రహ్నుఁడైనఁ జేయు నె
త్తఱి విపదుగ్రదండ పరతంతుఁడు గాక చిరంబు రాజ్యమున్.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

3. యామునాచార్యులు చెప్పిన రాజనీతి సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 13 (23.11.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(2 X 2 = 4 మా )**

1. పాటలు అంటే పిల్లలు చెవికూసుకుంటారు. వాక్యంలో జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి
2. చర్మం చెప్పులు కుట్టించి ఇచ్చినప్పటికీ అతని ఋణం తీరదని రిషిత్ అన్నాడు. **(జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 X 2 = 8 మా)**

3. యుద్ధ విజేత పార్శ్యభాగ కవిని గురించి వివరించండి
4. కన్యాశుల్కం నాటకం ప్రక్రియ గురించి వివరించండి

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

5. యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష – 13 (23.11.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-2 : SHINING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(4 X 1 = 4మా )**

1. ప్రణాళికా బద్ధంగా చదివితే విజయం <u>తథ్యం</u>. **(వాక్యంలో గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి)**
   అ) నిజం    ఆ) అబద్ధం    ఇ) తప్పుదు    ఈ) నిర్ణయం    (    )
2. <u>సమరం</u>లో సైనికులు పోరాడుతూ ప్రాణత్యాగం చేశారుళివాక్యంలో
   **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**
   అ) మరణం, రణం    ఆ) యుద్ధం, రణం    (    )
   ఇ) సామరస్యం, పోరాటం    ఈ) శిక్షణ, రక్షణ
3. విక్రముడు <u>ఏడుదీవులు</u> దాటి వెళ్ళాడు. **(గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి.)**
   అ) ఏడు అనే దీవులు    ఆ) ఏడు సంఖ్య గల దీవులు    (    )
   ఇ) ఏడు కొరకు దీవులు    ఈ) ఏడ్చేటు వంటి దీవులు
4. ఆ కప్పు ఖాళీగా ఉంది . **(వ్యతిరేకార్థక వాక్యంగా మార్చండి.)**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.** **(4 X 2 = 8 మా)**

5. యుద్ధ విజేత పార్శ్యభాగ కవిని గురించి వివరించండి?
6. కన్యాశుల్కం నాటక నేపథ్యం గురించి వివరించండి?

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **(8 మా)**

7. యుద్ధాల వలన వచ్చే నష్టాలను, శాంతి వలన చేకూరే ప్రయోజనాలను పట్టిక రూపంలో రాయండి.

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 14 (30.11.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.**

1. విభీషణుడు పాత్ర స్వభావం వివరించండి? **4 మా**

కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి? **8 మా**

2 పరనింద పనికి రాదు. అంతమాత్రాన ఆత్మప్రశంస మంచిదని కాదు. మనలో ఎన్ని దోషాలున్నా ఇతరుల్ని దూషించడం మానవ సహజం. అది తప్పు. బుద్ధి స్థిరంగా ఉండడం అవసరం. నిమిష నిమిషానికి మతి చలించే తత్వం మంచిది కాదు. ఈ మంచిని పెంచుకుంటేనే మానవులకు సద్గతి కలుగుతుందని అన్నమాచార్యుల ప్రబోధం.

**ప్రశ్నలు**

అ) మానవులకు సహజంగా ఉండే లక్షణం ఏమిటి?

ఆ) ఎలాంటి తత్వం మంచిది కాదు?

ఇ) మానవులకు సద్గతి ఎలా కలుగుతుంది?

ఈ) గద్యం ఆధారంగా ఒక అర్థవంతమైన ప్రశ్న తయారుచేయండి.

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **8 మా**

3. లంకాదహనం వృత్తాంతాన్ని వివరించండి

# 10వ తరగతి - తెలుగు

## తెలుగు (ప్రథమ భాష)

## లఘు పరీక్ష - 14 (30.11.2026)

**సమయం : 30 ని॥** **గరిష్ఠ మార్కులు : 20**

**LEVEL-1 : RISING STAR**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **(6 X 1 = 6మా )**

1. అన్నమయ్య తెలుగు పదకవిత్వానికి <u>ఆద్యుడు</u>. **(వాక్యంలో గీత గీసిన పదానికి సరైన అర్థం గుర్తించండి)**
   అ) మూడవవాడు ఆ) మొదటివాడు ఇ) చివరివాడు ఈ) రెండవవాడు ( )
2. మానవ జీవితాన్ని <u>చింత</u> కృంగదీస్తుంది **(గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి)**
   అ) దిగులు, బెంగ ఆ) మనస్సు, హృదయం ( )
   ఇ) బుద్ధి, మతి ఈ) ఇంద్రియజ్ఞానం, విసుగు
3. <u>తిరమయిన</u> ఆలోచనలు జీవితానికి వరముగా మారతాయి **(గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించండి)**
   అ) స్తిరం ఆ) స్థిరం ఇ) తిమిరం ఈ) తీరం ( )
4. పాలకడలిని మధించి <u>సుధ</u> ను పొందారు **(గీత గీసిన పదానికి నానార్థాలు గుర్తించండి)**
   అ) పాలు, అమృతం ఆ) సముద్రం ,సాగరం ( )
   ఇ) దేవతలు, రాక్షసులు ఈ) నీరు ,జలం
5. <u>పరమాత్ముడు</u> సర్వాంతర్యామి **(గీత గీసిన పదాన్ని విడదీసి గుర్తించండి)**
   అ) పర + ఆత్ముడు ఆ) పరమా + అత్ముడు ఇ) పరమ + ఆత్ముడు ఈ) ప + రాత్ముడు ( )
6. <u>అవివేకి</u>తో స్నేహం తెలివైన శత్రువు కంటే ప్రమాదం (గీత గీసిన పదానికి విగ్రహ వాక్యం గుర్తించండి)
   అ) వివేకం కలవారు ఆ) వివేకం లేనివారు ఇ) వివేక వంతులు ఈ) విజ్ఞానము లేని వారు ( )

**పద్యంలోని అలంకారాలను గుర్తించి, పేరు రాయండి** **2 మా**

7. మన వేటికి నూతనమా!
   తన మానినిc బ్రేమ? తనకు దక్కితిననుమా
   ననుమానక దయ దనరం
   దనరంతలు మాని నరసధవు రమ్మనవే.

**కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానం రాయండి.**

8. విభీషణుడు పాత్ర స్వభావం వివరించండి? **4 మా**

**కింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **8మా**

9. అన్నమయ్య సంఘ సంస్కరణాభిలాషను గురించి రాయండి ?

(లేదా)

రామ రావణ యుద్ధాన్ని వివరించండి.

BOARD OF SECONDARY EDUCATION

Andhra Pradesh



DEPARTMENT OF SCHOOL EDUCATION

Andhra Pradesh